ప్రజాశక్తి



సోమవారం 6 మే 2024 | 8 పేజీలు | కర్నూలు | నంద్యాల

టారెత్తిస్తున్న ఎండలు

- నిప్పుల కొలిమిని తలపిస్తున్న ఎండలు - రోజురోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతలు
- 45 డిగ్రీలు దాటుతున్న ఎండలతో జనం ఉక్కిరిబిక్కిరి - శీతల పానీయాలకు పెరిగిన గిరాకీ

గొడుగుతో వెళ్తున్న వ్యక్తి

ప్రజాశక్తి - బనగానపల్లె

భానుడు బగ్గమంటున్నాడు. పగటి ఉష్ణోగ్రతలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి .ఉదయం 9 గంటలకే ఎండ తీవ్రత మొదలవుతుంది .ఉక్కపోతతో ప్రజలు అల్లాడిపోతున్నారు. బనగానపల్లె మండలంలో శనివారం, ఆదివారం 45 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు కావడంతో ప్రజలు ఎండ వేడిమికి తట్టుకోలేక అల్లాడిపోతున్నారు. ఎండలు నిప్పుల కొలిమిని తలపిస్తున్నాయి. ఇంటి నుండి బయటకు వచ్చేస్తే వడగాలులకు ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. అధిక ఉష్ణోగ్రతతో ప్రజలు అల్లాడిపోతున్నారు. రానున్న రోజుల్లో ఎండ తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందని, అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకు రావద్దని అధికారులు సూచిస్తున్నారు. ఈ సంవత్సరం వేసవి ప్రారంభం నుండే భానుడు విశ్వరూపం ప్రదర్శిస్తున్నాడు. రోజురోజుకు ఉష్ణోగ్రతలు పెరుగుతుండడంతో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. ఎండ తీవ్రతతో పాటు వడగాలులు ప్రజల్ని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ఉదయం 10 గంటలనుండి బానుడు భగభగమంటున్నాడు. సాయంత్రం 6 గంటల వరకు ఎండ తీవ్రత తగ్గడం లేదు. గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం అధిక ఉష్ణోగ్రతలు నమోదైనట్లు అధికారులు తెలిపారు.ఎండ తీవ్రతతో ప్రజలు ఇళ్లలో నుంచి బయటకు వచ్చేందుకు భయపడుతున్నారు. వృద్ధులు, చిన్నపిల్లలు ఎండ వేడిమికి ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు .ఎండలు అధికం కావడంతో ఎండా వేడిమి నుండి ఉపశమనం పొందేందుకు ప్రజలు శీతల పానీయాల వైపు పరుగులు తీస్తున్నారు .మజ్జిగ, చెరుకు రసం ,లస్సి ,బెంకాయ నీళ్ల వంటి శీతల పానీయాలకు గిరాకీ పెరిగింది. పట్టణంలోని ప్రధాన కూడలిలో చెరుకు రసం, శీతల పానీయాల షాపులు కిటకిటలాడుతున్నాయి. కూలర్లు, ఫ్రిజ్జులు, ఏసీలకు డిమాండ్ పెరిగింది.

ఎండ వేడిమికి గని కార్మికులు, వ్యవసాయ కూలీలు, ఉపాధి కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండలంలో మిరప కోతలు అధికంగా ఉండడంతో కూలీలు మండలంలోని పడమటి పల్లెల నుండి ఆటోలలో మిరప పండుకు కోయడానికి కూలీ పనికి వెళ్తున్నారు. ఉదయం 6 గంటలకు కూలీ పనికి వెళ్లి 12 గంటలకు ముగించుకుంటున్నారు. గని కార్మికుల అవస్తలువర్ణాతీతం.

వార్త 3లో

నేటి నుండి పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ

- జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ జి.సృజన

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

కర్నూలు జిల్లాలో సోమవారం నుండి అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారుల పరిధిలో ఈ నెల 7 నుంచి నుండి 8వ తేది వరకు పోస్టల్ బ్యాలెట్, హో ఓటింగ్ ప్రక్రియ ప్రారంభమవుతుందని జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ జి.సృజన తెలిపారు. ఆదివారం ఆమె టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోస్టల్ బ్యాలెట్‌కు సంబంధించిన షెడ్యూలు, వెన్యూ వివరాలను పొలిటికల్ పార్టీలు, అభ్యర్థులకు ముందుగానే తెలియచేయాలని అధికారులను ఆదేశించారు. ఫెసిలిటేషన్ సెంటర్లలో పోస్టల్ బ్యాలెట్‌కు సంబంధించిన ఓటర్లకు దిశా నిర్దేశం చేసేందుకు వీలుగా ఖచ్చితంగా హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అదే విధంగా వేచి ఉన్న వారి కోసం షామియానా, తాగునీరు, కుర్చీలు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఓటర్లకు టోకెన్ సిస్టం అమలు చేసి క్రమ పద్ధతిలో ఓటింగ్ జరిగేలా చూడాలన్నారు. పోలీస్ సెక్యూరిటీ, మంచి మైక్ సిస్టంను కూడా ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఫెసిలిటేషన్ సెంటర్‌లో విధులు నిర్వహించే సిబ్బందికి అవసరమైన స్టేషనరీ, కుర్చీలు, టేబుళ్లు ఇప్పటికే ఏర్పాటు చేసుకొని ఉండాలన్నారు. ఓటింగ్ సీక్రసీని కాపాడేలా ఓటింగ్ కంపార్టమెంట్లను ఏర్పాటు

పోస్టర్ బ్యాలెట్ సెంటన్‌ను పరిశీస్తున్న కలెక్టర్ సృజన

చేయాలన్నారు.. ఫెసిలిటేషన్ సెంటర్‌లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. మొత్తం ప్రక్రియను వీడియోగ్రఫీ చేయించాలన్నారు. ఫెసిలిటేషన్ సెంటర్‌లో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ ప్రారంభించే ముందు ట్రంక్‌బాక్స్ ఖాళీగా ఉందనే విషయాన్ని వీడియోలో రికార్డు చేయించాలన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఏజెంట్లకు చూపించాల్సిన అవసరం ఉందన్నారు. అదే విధంగా ప్రక్రియ పూర్తయిన తర్వాత వారి ముందే ట్రంక్ బాక్స్‌ను లాక్ వేసి సీల్ వేయాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ పూర్తయిన అనంతరం అభ్యర్థుల సమక్షంలో లోకల్ ట్రెజరీలో డిపాజిట్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఫెసిలిటేషన్ సెంటర్లో విధులు నిర్వహించే సిబ్బంది రేపు ఉదయం 7 గంటలకు విధులలో ఉండాలన్నారు. అవసరమైనంత మంది గెజిటెడ్ అధికారులను సిద్ధంగా

వార్త 3లో

సిపిఎం బహిరంగ సభను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

సిపిఎం పాణ్యం నియోజకవర్గ అభ్యర్థి గౌస్ దేశాయ్‌కి మద్దతుగా సోమవారం కల్లూరులోని చేన్నమ్మ సర్కిల్లో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని ఎపి ఆటో అండ్ ట్రాలీ డ్రైవర్స్ యూనియన్ ఓల్డ్ సిటీ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు రవికుమార్, మహమూద్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ బహిరంగ సభకు సిపిఎం పోలిట్ బ్యూరో సభ్యులు ఎంఏ బేబీ, సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే ఎంఏ.గఫూర్ ప్రధాన వక్తలుగా హాజరవుతారన్నారు. ఈ బహిరంగ సభకు పెద్ద ఎత్తున ఆటో డ్రైవర్లు తరలిరావాలని కోరారు.

వైసిపి హయాంలో రాష్ట్ర నాశనం

- ఆదోని సభలో కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజనాథ్ సింగ్

వార్త మెయిన్‌లో..

కౌంటింగ్ కేంద్రాల్లో పటిష్ట ఏర్పాట్లు : కలెక్టర్

ఏర్పాట్లను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్, ఎస్పి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

ఎన్నికల కమిషన్ నిబంధన మేరకు కౌంటింగ్ కేంద్రాలలో ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి కె.శ్రీనివాసులు పేర్కొన్నారు. ఆదివారం నంద్యాల పట్టణ శివారు ప్రాంతంలోని ఆర్‌జిఎం ఇంజనీరింగ్ కాలేజీ, శాంతిరాం మెడికల్ కళాశాల, శాంతిరాం ఫార్మసీ కాలేజీలలో సాధారణ ఎన్నికల కోసం ఏర్పాటు చేస్తున్న స్ట్రాంగ్‌రూంలు, రిసెప్షన్ కేంద్రాల ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డిలతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కౌంటింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూంల్లో చేపట్టాల్సిన భద్రతా ఏర్పాట్లపై సంబంధిత

వార్త 3లో

సమస్యలన్నీ పరిష్కరిస్తాం

- ఎమ్మెల్యేగా సిపిఎం, ఎంపిగా కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి
- ఎంపి.గఫూర్‌తో కలిసి డి గౌస్ దేశాయి ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు ప్రత్యా మ్నాయ పరిష్కారాలు చేసి చూపుతామని సిపిఎం పాణ్యం ఎమ్మెల్యే అభ్యర్థి డి.గౌస్ దేశాయి అన్నారు. ఆదివారం వీకర్ సెక్షన్ కాలనీ, ఎన్టీఆర్ బిల్డింగ్స్‌లో ఎన్నికల ప్రచారాన్ని సిపిఎం కేంద్ర కమిటీ ఎంఏ.గఫూర్‌తో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి ప్రజలు అడుగడుగునా హారతులు పట్టి, పూల వర్షం కురిపించారు. కార్యకర్తలు పూలమాలలతో, బాణాసంచాతో ఘన స్వాగతం పలికారు. ప్రజానాట్యమండలి కళాకారులు ప్రచారం ముందు భాగంలో డబ్బులు వాయిస్తూ నృత్యం చేస్తూ కార్యకర్తలు ఉత్సాహాన్ని నింపారు. ఈ సందర్భంగా గౌస్ దేశాయ్ మాట్లాడుతూ పేద ప్రజలు జీవితమంతా కష్టాల సుడిగుండంలో మునిగిపోతున్నారన్నారు. చివరికి వారి చావు అనంతరం కూడా కష్టాలు వెంబడిస్తూనే ఉన్నాయన్నారు. వీకర్ సెక్షన్ కాలనీలో సుమారు 40 వేల మంది జనాభా నివసిస్తున్నారని, చస్తే శవాన్ని పూడ్చి పెట్టుకోవడానికి సరైన స్మశాన వాటిక లేదన్నారు. సమాధులు కోసం రెండు లేదా మూడు అడుగుల లోతు కూడా తవ్వకముందే బండరాయి పడుతోందని తద్వారా శవాన్ని పూడ్చి పెట్టడం, అంత్యక్రియలు చేయడం కష్టతరంగా మారుతుందని అన్నారు. ఇది పేద ప్రజల తీవ్ర మనోవేదనకు గురి చేస్తుందన్నారు. అనేకమార్లు ప్రత్యామ్నాయంగా స్మశాన ఏర్పాటు చేయాలని సిపిఎం పోరాటం చేసిందని గుర్తు చేశారు. అధికారంలో ఉన్న ఎమ్మెల్యేకు, అధికారులకు ప్రజలు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా చెవిటి వాని ముందు శంఖం ఊదిన చందంగా పరిస్థితి తయారయిందని అన్నారు. కాలనీలో మంచినీటి సమస్య తీవ్రంగా మారిందన్నారు. రెండు, మూడు రోజులకు ఒక మారు మంచినీరు కులాయిలకు వస్తుందన్నారు.

సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎంఏ.గఫూర్, పాణ్యం అభ్యర్థి గౌస్‌దేశాయ్‌లకు హారతులు, పూలతో స్వాగతం పలుకుతున్న నేతాజీ హౌసింగ్ కాలనీ మహిళలు

వచ్చినా మోటార్లు లేని పేద ప్రజలకు మంచినీరు అందడం లేదన్నారు. నీటి కోసం పేదలు కళ్ళు కాయలు కాసేలా ఎదురుచూడాల్సి వస్తుందని అన్నారు. ప్రజా ప్రతినిధులకు కబ్జాలు చేయడం, సొంత ఆస్తులు పోగేసుకోవడం తప్ప ప్రజల

వార్త 3లో

అందరికి సంక్షేమం పథకాలు అందితేనే ఓటేయండి : వైసిపి

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

అందరికీ సంక్షేమ పథకాలు అందితేనే ఓటేయండని ధైర్యంగా చెప్పే దమ్మున్న నాయకుడు వైఎస్.జగన్ అని కోడుమూరు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సతీష్, కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. కర్నూలు మండలం ఎదురూరు ,ఆర్. కొంతలపాడు గ్రామాలలో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్ రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సతీష్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి గడపకు అందితేనే ఓటువేయమని చెప్పిన దమ్మున్న నాయకుడు జగన్ అని అన్నారు.. కుల, మతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు జగనన్న ప్రభుత్వంలో మంచి జరిగిందని అన్నారు.. కుటుంబాలు ఆర్థికంగా ఎదిగేందుకు జగనన్న పథకాలు మహిళలకు దోహపడ్డాయని అన్నారు.. వృద్దులకు, వికలాంగులకు నేరుగా ఇంటికి వస్తున్న పెన్షన్లు రాకుండా చేసి కార్యాలయాల చుట్టూ తిరిగేలా చేసిన చంద్రబాబుకు తగినబుద్ధి చెప్పాలన్నారు.. జగనన్న పల్లెలను, పట్టణాలను అభివృద్ధి చేస్తుంటే, చంద్రబాబు మాత్రం పల్లెలో కక్షలు, గొడవలు పెట్టాలని చూస్తున్నారన్నారు. ఎవరికైనా వైద్యం విషయంలో సమస్యలు ఉంటే తనకు నేరుగా ఫోన్ చేయమని ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సతీష్ ఫోన్ నెంబరు ప్రజలకు ఇచ్చారు.రానున్న రోజుల్లో నియోజకవర్గంలో నాణ్యమైన విద్య, వైద్యం అందరకీ అందేలా కృషి చేస్తానన్నారు.. రోడ్డు సమస్య, నీటి సమస్యకు కూడా శాశ్వత పరిష్కారం కోసం ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు..చంద్రబాబు, తనకూటమి ఎన్ని కుట్రలు చేసిన, ప్రజలు వైసిపి ఫ్యాన్ గుర్తుకు ఓటువేయ్యడానికి సిద్ధంగా ఉన్నారని మళ్ళీ సీఎంగా జగనన్న కావడం ఖాయమని అన్నారు.. అలాగే కోడుమూరు గడ్డ ఎప్పటికి వైసిపి అడ్డ నే అని అన్నారు..మే13 న జరిగే ఎలక్షన్ లో ఫ్యాన్ గుర్తుకు ఓటువేసి జగనన్న బలపర్చిన ఎమ్మెల్యే అభ్యర్థి ఆది మూలపు సతీష్‌కు, ఎంపీగా బివై రామయ్యకు ఓట్లు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు..

ఆర్ కొంతలపాడులో మహిళలతో మాట్లాడుతున్న డాక్టర్ సతీష్

వైసిపి మేనిఫెస్టో కరపత్రాన్ని విడుదల చేస్తున్న ఇంతియాజ్ తదితరులు

వైసిపికి మెగాస్టార్ చిరంజీవి ఫ్యాన్స్ మద్దతు

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

కర్నూలు జిల్లా మెగాస్టార్ చిరంజీవి ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షులు శివ కుమార్ కర్నూలు నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎఎండి ఇంతియాజ్ సమక్షంలో వెంకటేశ్వర్లు, ఆంజనేయులు, రమేష్ బాబు ప్రతాప్ ,వారి సభ్యులు కర్నూలు నియోజకవర్గం వైసిపి కార్యాలయానికి వెళ్లి మద్దతు తెలిపారు. అనంతరం కరపత్రం ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్నను ముఖ్యమంత్రిగా చూసుకోటకు అహర్నిశలు కష్టపడతామన్నారు. ఖచ్చితంగా విజయంవైసిపిదేనని ధీమా వ్యక్తం చేశారు. ఇంతియాజ్‌ను ఎమ్మెల్యేగా గెలుపడానికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామన్నారు.

మా సవాల్‌ను స్వీకరించే దమ్ము నీకుందా చంద్రబాబు

కర్నూలు ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

టిడిపి అధినేత చంద్రబాబు మైనార్టీల ద్రోహి అని కర్నూలు ఎమ్మెల్యే ఎంఏ హఫీజ్ ఖాన్ విమర్శించారు. ఆదివారం ఆయన కర్నూలు నగరంలోని తన కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్ రెడ్డి నెల్లూరులో మాట్లాడుతూ ముస్లింల 4శాతం రిజర్వేషన్ కచ్చితంగా కాపాడుతాం, ఎన్ఆర్సి, సిఎఎ లాంటి చట్టాలను వ్యతిరేకిస్తాం, యుసిసిలో మీ మానో భవనాలు దెబ్బతింటున్నయ్ అంటే కచ్చితంగా దాన్ని కూడా వ్యతిరేకిస్తాం అని ధైర్యంగా చాలా స్పష్టతతో చెప్పిన దమ్మున్న నాయకుడు జగన్ అని అన్నారు. చంద్రబాబు నీకు సూటిగా అడుగుతున్నాం నీకు దమ్ము ధైర్యం ఉంటే నువ్వు నీ పార్టీ పొత్తు పెట్టుకొన్న బిజెపి నాయకులతో నువ్వు ఇదే మాట చెప్పియగలుగుతావా అని సవాలు విసిరారు.

పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోండి : డాక్టర్ సృజన

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

పోస్టల్ బ్యాలెట్ ఓటర్లు ఆయా నియోజక వర్గాల్లో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్లలో ఓటు హక్కు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ జి.సృజన విజ్ఞప్తి చేశారు.. ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులు ఓటర్ల జాబితాలో పేరు ఉండి, అనివార్య కారణాల వల్ల పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకోలేకపోతే, ఏ నియోజక వర్గంలో ఓటు ఉంటే, ఆ నియోజకవర్గం ఆర్వో కు 6,7,8 తేదీల్లో ఫామ్ 12 దరఖాస్తు, ఎన్నికల డ్యూటీ ఆర్డర్‌లను సమర్పించి, అక్కడే ఉన్న ఫెసిలిటేషన్ సెంటర్‌లో ఓటు హక్కు వినియోగించుకోవచ్చని కూడా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.. ఆదివారం 138-పాణ్యం అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి నగరంలోని బి-క్యాంప్ లోనున్న ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్ ను, 137-కర్నూలు అసెంబ్లీ సంబంధించి ఏ క్యాంపు లోనున్న ఇందిరా గాంధీ మెమోరియల్ మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్‌లో ఏర్పాటుచేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్‌ను, 143-కోడుమూరు అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి పాత కంట్రోల్ రూమ్ దగ్గరగల ప్రభుత్వ టౌన్ మోడల్ హైస్కూల్ లో ఏర్పాటుచేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్ ను జిల్లా ఎన్నికల అధికారి పరిశీలించారు. ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

Format C-1

Declaration about Criminal Cases

(As per the judgement dated 25th September, 2018 of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of the candidate: **Dara Shekhar**
D/No.1-140, Allur Village, Uyyalawada Mandal, Nandyala District, Andhra Pradesh-518134.

Name of Political Party: **Jaibhim Rao Bharat Party**
(Independent Candidates should write "Independent "here)

Name of Election: **General Elections to Assembly 2024**

Name of Constituency: **Allagadda Assembly Constituency**

I Dara Shekhar (name of candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending Criminal Cases

SI. NO.	Name of Court	Case No & dated	Status of case(s)	Section(s) of Acts concerned and brief description of offence(s)
1.	Junior Civil Judge Court Koilakunta.	C.C.150/2023, 23/02/2023.	pending	Sec 324, 506 IPC, Voluntarily causing hurt by dangerous weapons.

(B) Details about cases of convention for criminal offences

SI. NO.	Name of Court & date(s) of order(s)	Description of offence(s) & punished imposed	Maximum Punishment Imposed
1.	NIL	NIL	NIL

Sd/- Dara Sekhar
Contesting Jaibhim Rao Bharat Party
134 Allagadda Assembly Constituency

FORMAT C-1

Declaration about Criminal Cases

Name of the Address of Candidate: **SINGARI CHANDRA SEKHAR** son/daughter/wife of SINGARI LATCHAPPA, Aged 62 Years, resident of H.No.50/764-2, 1st Floor, Murali Madhav Nivas, Deva Nagar, Kurnool City, Kurnool District, A.P.

Political Party : **INDEPENDENT CANDIDATE**

Name of the Election **: ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY**

Name of the Constituency : **137-KURNOOL ASSEMBLY CONSTITUENCY**

I, **SINGARI CHANDRA SEKHAR** a candidate for the above mentioned election declare for Public information the following details about my criminal and antecedent.

(a)	(b)	(c)
FIR No. with name and address of Police Station concerned	Case No. with Name of the Court	Section(s) of concerned Acts/Codes involved
Cr.No.5/X/2010 of CCS Police Station, Kurnool	CC1217/2020 JFCM, Kurnool	Sections 193, 201, 205, 409, 419, 420, 426, 463, 465, 466 467, 468, 471 & 472 & u/s 82 of R.A.1908 r/w 120-B of IPC
Not applicable	Not applicable	Not applicable

Sd/- SINGARI CHANDRA SEKHAR
137-KURNOOL ASSEMBLY CONSTITUENCY

FORMAT C-1

Declaration about Criminal Cases

Name of the Address of Candidate: **BHARATH N** son/daughter/wife of NAGESH N, Aged 30 Years, resident of H.No. 85/78-2-1, Plot No. 507, Shareen Nagar, Kurnool A.P.

Political Party : **INDEPENDENT CANDIDATE**

Name of the Election **: ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY**

Name of the Constituency : **137-KURNOOL ASSEMBLY CONSTITUENCY**

I, **BHARATH N** a candidate for the above mentioned election declare for Public information the following details about my criminal and antecedent.

(a)	(b)	(c)
FIR No. with name and address of Police Station concerned	Case No. with Name of the Court	Section(s) of concerned Acts/Codes involved
Cr.No.664/2020, Sec.324 r/w.34 IPC-III Town P.S., Kurnool ii) FIR No.196/2023 dt. 18.06.2023 of Kurnool II Town P.S., u/s. 448, 427, 506 r/w. 34 IPC Not applicable	Not applicable	Not applicable
Not applicable	Not applicable	Not applicable

Sd/- BHARATH N
137-KURNOOL ASSEMBLY CONSTITUENCY

నేటి నుండి పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ

మొదటి పేజీ తరువాయి.. ఉంచుకోవాలని కలెక్టర్ రిటర్నింగ్ అధికారులను ఆదేశించారు.. హోమ్ ఓటింగ్ చేయించుటకు వెళ్లే మొబైల్ పోలింగ్ టీమ్ లు ఖచ్చితంగా అవసరమైన స్టేషనరీ తీసుకొని వెళ్లడంతో పాటు, హోమ్ ఓటింగ్ ప్రక్రియ మొత్తం వీడియోగ్రఫీ చేయించాలన్నారు. హోమ్ ఓటింగ్‌కు సంబంధించిన సమాచారాన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులకు కూడా తెలియజేయాలన్నారు. అదే విధంగా ఓటింగ్ ప్రక్రియ ప్రారంభించే ముందు ట్రంక్ బాక్స్ ఖాళీగా ఉందనే విషయాన్ని వీడియోలో రికార్డు చేయించి, రాజకీయ పార్టీల ఏజెంట్లకు చూపించాలన్నారు. అదే విధంగా వారి ముందే ట్రంక్ బాక్స్ ను లాక్ వేసి సీల్ వేయాలన్నారు. ప్రక్రియ అనంతరం అభ్యర్థుల సమక్షంలో లోకల్ ట్రెజరీలో డిపాజిట్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఫెసిలిటేషన్ సెంటర్‌లలో జరగనున్న పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియను, హోమ్ ఓటింగ్ ప్రక్రియను అబ్జర్వర్లు పర్యవేక్షిస్తారని ఎన్నికల అధికారి పేర్కొన్నారు.

కౌంటింగ్ కేంద్రాల్లో పటిష్ట ఏర్పాట్లు : కలెక్టర్

మొదటి పేజీ తరువాయి.. అధికారులకు పలు సూచనలు చేశారు. పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ఆరు సెగ్మెంట్లవారీగా స్ట్రాంగ్‌రూం, కౌంటింగ్ రూం ఏర్పాట్లపై చర్చించారు. స్ట్రాంగ్‌రూంలకు కిటికీలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్స్‌లను తీసుకొచ్చే వాహనాలకు అవసరమైన పార్కింగ్ ప్రదేశాలను, ఓట్ల లెక్కింపు కేంద్రాలకు వచ్చే ప్రజాప్రతినిధుల వాహనాలకు కూడా పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఓట్ల లెక్కింపు కేంద్రాల్లో టేబుళ్ల ఏర్పాటు, రాజకీయ పార్టీల ఏజెంట్లు కూర్చునేందుకు చుట్టూరా బారి కేడింగ్, అభ్యర్థులు, ఏజెంట్లు వచ్చి వెళ్లేందుకు ప్రత్యేక దారి తదితర ఏర్పాట్లకు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని ఆర్‌అండ్‌బి అధికారులకు సూచించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ స్ట్రాంగ్ రూముల దగ్గర కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తుతో నిరంతర నిఘా ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అదనపు ఎస్పి కె.ప్రవీణ్ కుమార్, నంద్యాల టౌన్ డిఎస్పి ఎస్.రవీంద్రనాథ్ రెడ్డి, పాణ్యం ఇన్స్పెక్టర్ నల్లప్ప, ఆర్‌అండ్‌బి అధికారులు పాల్గొన్నారు.

సమస్యలన్నీ పరిష్కరిస్తాం

గౌస్ దేశాయ్‌కు వీరతిలకం దిద్దుతున్న సిపిఎం అభిమాని సుజాత

మొదటి పేజీ తరువాయి.. కష్టాలు ఏమాత్రం పట్టడం లేదన్నారు. ఎమ్మెల్యేగా గెలిచి 10 ఏళ్ళ అధికారంలో ఉన్నా సమస్యలను పట్టించు కోలేదన్నారు. గతంలో సిపిఎం ఎమ్మెల్యేగా ఎంపీ గఫూర్ నిర్మించిన సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ ఓవర్ హెడ్ ట్యాంకుల ద్వారానే నేటికీ ప్రజలు మంచినీరు తాగుతున్నారన్నారు. అనంతరం పెరిగిన జనాభాకు అనుగుణంగా ఏ ఒక్క కొత్త సమ్మర్ స్టోరేస్ ట్యాంకును గాని, కనీసం ఓవర్ హెడ్ ట్యాంకును గాని ప్రత్యామ్నాయంగా నిర్మించలేదన్నారు. మూడు నాలుగు నెలలు గడిచినా మురికి కాలువలు పూడిక తీయడం లేదన్నారు. సుందరయ్య పార్కు అభివృద్ధికి నోచుకోక దిబ్బగుంతలా మారిందన్నారు. తాను గెలిస్తే ప్రజలకు ఆహ్లాదకరంగా, మానసిక ప్రశాంతతను కలిగించే పార్కులను కబ్జాకు గురి కాకుండా అభివృద్ధి చేస్తామన్నారు. సమస్యల పరిష్కారానికి సిపిఎం గెలుపు ఒక్కటే మార్గం అన్నారు. ఈ ఎన్నికల్లో సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకే ఓటేసి గెలిపించాలని, గెలిచిన వెంటనే స్మశాన వాటికి సమస్యను, మంచినీటి సమస్యను పరిష్కరిస్తామని హామీని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పిఎస్ రాధాకృష్ణ, నగర్ కార్యదర్శి టి.రాముడు, జిల్లా కమిటీ సభ్యులు ఎండి. ఆనంద్‌బాబు, టి. నరసింహ, ఎన్.అలివేలు, గురు శేఖర్, దివాకర్, రఫీ, నాయకులు గోవిందు, స్థానిక నాయకులు పద్మమ్మ, రషీదా, జమ్మన్న, సత్యం, జానీ, ప్రజానాట్యమండలి కళాకారులు పాల్గొన్నారు.

టారెత్తిస్తున్న ఎండలు

మొదటి పేజీ తరువాయి..పైన వేడిమి కింద బండలు కాలుతుండడంతో గని కార్మికులు అల్లాడిపోతున్నారు. పనులు చేయలేక తీవ్ర అవస్థలు పడుతున్నారు.

వడదెబ్బ లక్షణాలు: ఎండ ఎక్కువైనప్పుడు మనిషి శరీరంలోని ఉష్ణోగ్రతను నియంత్రించే నాడీ వ్యవస్థ దెబ్బతిని వడ దెబ్బకు గురవుతారు .శరీరంలో ఉష్ణోగ్రత పెరిగి మెదడు మీద ప్రభావం చూపుతుంది .తీవ్ర తలనొప్పి, తల తిరగడం, నాలుక ఎండి పోవడం, చెమట పట్టకుండా ఉండడం, ఎండిపోయిన చర్మంతో ఎక్కువ జ్వరం కలిగి ఉండటం వంటి వాటితో అపస్మారకు స్థితికి వెళ్లడం వడదెబ్బ లక్షణాలు.

వడదెబ్బకు తీసుకోవలసిన జాగ్రత్తలు: సాధ్యమైనంతవరకు మధ్యాహ్న 12 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు బయట తిరగకూడదు. తప్పనిసరిగా బయటకు వెళ్లాల్సి వస్తే ఉప్పు కల్పిన మజ్జిగ లేదా ఉప్పుకలిపిన పళ్ళ రసాలు తాగి బయలుదేరాలి. తెల్లని దుస్తులు ధరించాలి. నల్లని వస్త్రాలు ఏమాత్రం ధరించకూడదు. ఆల్కహాల్ సేవించడం వల్ల రక్తనాళాలు వ్యాకోచించి ఎక్కువ చెమట వచ్చి విషమ పరిస్థితికి దారితీస్తుంది .ఇంటి గదుల్లో ఉష్ణోగ్రత తగ్గించడానికి కిటికీలు, తలుపులకు తెరలు వాడి వేడిని తగ్గించుకోవాలి .ఫ్యాన్లు, కూలర్లు, ఎయిర్ కండిషన్లు వాడాలి. బయటకు వెళ్లాల్సిన పరిస్థితిల్లో గొడుగు లేదా తలకు టోపి, కనీసం రుమాల ధరించాలి.

ప్రథమ చికిత్స: వడదెబ్బ తగిలిన వ్యక్తిని వెంటనే నీడ ప్రదేశానికి చేర్చాలి. ఆ వ్యక్తి శరీరంపై ఉండే దుస్తులు తొలగించి, చల్లని నీటితో శరీరాన్ని కడగాలి. ఐస్ ముక్కలను గుడ్డలో ఉంచి శరీరాన్ని తుడిచి చల్లని గాలి తగిలేలా చూడాలి. చల్లని నీరు, ఉప్పు ఇతర లవణాలు కలిగిన నీరు, ఒఆర్ఎస్ ద్రావణాన్ని తాగించాలి. వెంటనే ఆస్పత్రిలో చేరిపించి వైద్య సేవలు అందించాలి.

వేసవిలో జాగ్రత్తలు పాటించాలి

ఎండలు తీవ్రమైనందున వడదెబ్బ బారిన పడకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. జిల్లాలో 45 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. వడ దెబ్బ తగిలిన వారిలో 40 శాతం మంది మృతి చెందే అవకాశం ఉంది. వడదెబ్బకు గురైన వ్యక్తికి తక్షణమే వైద్య సేవలు అందిస్తే ప్రాణాపాయం నుంచి కాపాడవచ్చు. మధ్యాహ్నం 12 నుండి సాయంత్రం 4 గంటల వరకు అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటికి రావద్దు.

- డాక్టర్ శివశంకరుడు టంగుటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్

వైసిపి నుండి టిడిపిలో చేరిక

ప్రజాశక్తి - చాగలమర్రి : చాగలమర్రిలోని మల్లెం వీధిలో వైసీపీకి చెందిన మల్లెం లక్ష్మీనారాయణ, మల్లెం లక్ష్మీ నరసింహులు, మల్లం మురళీకృష్ణ, దయానంద రమేష్, శంకర్, సత్యనారాయణ, విష్ణు నారాయణ, శ్రీనివాసులు, శివశంకర్, నాగరాజు, శ్రీనివాసులు, మల్లెం రామయ్య, అన్నయ్య, రాధమ్మ, వెంకట లక్ష్మమ్మ, సుబ్బలక్షమ్మ, వీరమ్మ, దానమ్మ, జయంతిలతోపాటు మరో 50 కుటుంబాలు మాజీ మంత్రి భూమా అఖిలప్రియ సమక్షంలో టిడిపిలో ఆదివారం చేరారు. వీరందరికీ మాజీ మంత్రి పార్టీ కండువా కప్పి సాధారంగా ఆహ్వానించారు. అనంతరం మాజీ మంత్రి మాట్లాడుతూ ఎన్నికల్లో ఆళ్లగడ్డ ఎమ్మెల్యేగా తనను, ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరిల సైకిల్ గుర్తుపై ఓట్లను వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు ఎంఎస్ అస్సర్ భాష, నాయకులు కొలిమి హుస్సేన్ వల్లి, ముల్లాగాఫార్, ఆలంసా గారి మౌలాలి, హనీఫ్, ముల్లా అజీమ్, హుస్సేన్ భాష, ముల్లా మాలి, గౌసల్ ఆజం, జట్టి నాగరాజు, టైలర్ ఖాదర్, రామతీర్థం, లక్ష్మీ నారాయణ గౌడ్ ,ప్రతాప్ ,గుత్తి నర్సింహులు, అబ్దుల్లా, సమద్ పాల్గొన్నారు

టిడిపి హయాంలోనే మహిళల ఆర్థికాభివృద్ధి : అఖిల ప్రియ

పొదుపు సంఘాల ద్వారా మహిళల ఆర్థిక అభివృద్ధికి ఎనలేని కృషి చేసిన ఘనత టిడిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కుతుందని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే అభ్యర్థి, మాజీ మంత్రి భూమా అఖిలప్రియ అన్నారు. ఆదివారం స్థానిక నోబెల్ టాకీస్ పక్కన 1, 2, 3 ఎంపిటిసిల పరిధిలోని అక్క చెల్లెమ్మలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడారు కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు ఎంఎస్ అస్సర్ భాష, కాజా రసూల్, ముల్లా అజీమ్ అబ్దుల్లా, ఆలంసా గారి మౌలాలి, హనీఫ్, సమద్, ముల్లా అజీమ్, గఫార్, జట్టి నాగరాజు, ఖాదర్, అబ్దుల్లా, సల్లా నాగరాజు, అమీర్, చోటో, కసినేని ఓబులేష్, నరసింహారెడ్డి, పాల రామసుబ్బారెడ్డి, ఆర్ గఫార్‌లు పాల్గొన్నారు

మహారాజశ్రీ డిప్యూటి రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ఆర్థిఎట్రేటర్ నంద్యాల.

DRN/CF No. 03/2024

మెస్సర్స్ శ్రీరామ్ రాఘవేంద్ర చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్ కర్నూలు బ్రాంచి ... డిస్‌ప్యూటెంట్

వర్సెస్

V. Venkateswarlu మరియు 3 ఇతరులు ...అపొనెంట్స్

అపొనెంట్స్ 1 & 4 గురికి నోటీసులు

Opponents :

1. V. Venkateswarlu, S/o. V. Yellappa, Lineman, O/o. DEE Operation, APSPDCL Department, Nandyal.

4. A. Venkata Subbarayudu, S/o. A. Nadipi Subbarayudu, Cook, Govt. BC Hostel (Boys), Uyyalawada Mandal, Nandyal District. ...అపొనెంట్స్

డిస్‌ప్యూట్ బాకీమొత్తం రూ. 1,28,458/- రాబట్టుకొనుటకుగాను మీపైన దాఖలు చేసిన డిస్‌ప్యూట్‌లో 1&4వ అపొనెంట్స్ అయిన మీరు 17-05-2024వ తేది రోజున ఉదయం 11:00 గంటలకు మీరుకాని మీ తరపు న్యాయవాది ద్వారా కాని హాజరై మీకు ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకోవలెను. లేని యెడల సదరు డిస్‌ప్యూట్ దావా కేసు మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా : 17-05-2024

బై ఆర్డర్ ఆఫ్ ది డిప్యూటి రిజిస్ట్రర్ ఆఫ్ చిట్స్/ఆర్థిఎట్రేటర్, నంద్యాల.

మహారాజశ్రీ ఆళ్లగడ్డ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.P.No.20/2020 O.S.No.27/2017

అనిపిరెడ్డి పెద్ద సుబ్బారెడ్డి,
S/o. పుల్లారెడ్డి,
వయస్సు 67 సం॥,
అక్కంపల్లె గ్రామం,
సంజామల మండలం,
కర్నూలు జిల్లా. (నంద్యాల జిల్లా)

V/S

నార్లపల్లె ధనలక్ష్మి,
D/o. లేట్ వెంకటసుబ్బారెడ్డి,
వయస్సు 23 సం॥,
అక్కంపల్లె గ్రామం,
సంజామల మండలం,
కర్నూలు జిల్లా. (నంద్యాల జిల్లా)

4 వ J.Dr కు ఆర్డర్ 21 రూల్ 54 నోటీసులు

D.Hr, J.Dr అయిన నీపై E.P. షెడ్యూల్ దాఖలు ఆస్తిని జప్తు కోరి E.P దాఖలు చేసి ఉన్నందున సదరు E.P. లో నీ యొక్క హాజరు నిమిత్తం 10-05-2024 వ తేదీన ఉదయం 10:30 గంటలకు పై కోర్టులో నీవు స్వయంగా గాని మీ వకీలు ద్వారా గాని హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేని యెడల నీకు పరోక్షంగా E.P. తీర్మానించెదరు.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా : 10-05-2024

M. **షుక్రక్**,
D.Hr తరపున న్యాయవాది,
ఆళ్లగడ్డ.

మహారాజశ్రీ డిప్యూటి రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ఆర్థిఎట్రేటర్ కర్నూలు.

DRN/CF No. 11/2023

మెస్సర్స్ శ్రీరామ్ రాఘవేంద్ర చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్ కర్నూలు బ్రాంచి ... డిస్‌ప్యూటెంట్

వర్సెస్

M. Vengala Reddy మరియు 3 ఇతరులు ...అపొనెంట్స్

అపొనెంట్స్ 1 నుండి 3 గురికి నోటీసులు

Opponents :

1. M. Vengala Reddy, S/o. M. Gangadhar Reddy, R/o. H.No. 2-85, Chowtkur Village, Kurnool District.

2. D. Sudheer Kumar Reddy, S/o. B. Rama Subba Reddy, R/o. Plot No. 238, Silpa Singapore Towers, Dinnedevarapadu Village, Kurnool.

3. C. Sudhakar Reddy, S/o. C. Pakki Reddy, R/o. H.No. 87-1201-SP-57, Shiridi Sai Nivas, Dinnedevarapadu Village, Kurnool. ...అపొనెంట్స్

డిస్‌ప్యూట్ బాకీమొత్తం రూ. 8,18,150/- రాబట్టుకొనుటకుగాను మీపైన దాఖలు చేసిన డిస్‌ప్యూట్‌లో 1 నుండి 3వ అపొనెంట్స్ అయిన మీరు 17-05-2024వ తేది రోజున ఉదయం 11:00 గంటలకు మీరుకాని మీ తరపు న్యాయవాది ద్వారా కాని హాజరై మీకు ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకోవలెను. లేని యెడల సదరు డిస్‌ప్యూట్ దావా కేసు మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా : 17-05-2024

బై ఆర్డర్ ఆఫ్ ది డిప్యూటి రిజిస్ట్రర్ ఆఫ్ చిట్స్/ఆర్థిఎట్రేటర్, నంద్యాల.

మహారాజశ్రీ డిప్యూటి రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ఆర్థిఎట్రేటర్ నంద్యాల.

DRN/CF No. 10/2023

మెస్సర్స్ శ్రీరామ్ రాఘవేంద్ర చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్ కర్నూలు బ్రాంచి ... డిస్‌ప్యూటెంట్

వర్సెస్

B. Bala Naganna మరియు 5 ఇతరులు ...అపొనెంట్స్

అపొనెంట్స్ 1 & 3 గురికి నోటీసులు

Opponents :

1. B. Bala Naganna, S/o. B. Nageswara Rao, H.No. 2-187, Chabolu Village, Nandyal.

2. B. Nagamma, W/o. B. Nageswara Rao, H.No. 2-187, Chabolu Village, Nandyal.

3. B. Nageswaraiah, S/o. B. Nageswara Rao, H.No. 2-187, Chabolu Village, Nandyal. ...అపొనెంట్స్

డిస్‌ప్యూట్ బాకీమొత్తం రూ. 16,69,488/- రాబట్టుకొనుటకుగాను మీపైన దాఖలు చేసిన డిస్‌ప్యూట్‌లో 1 నుండి 3వ అపొనెంట్స్ అయిన మీరు 17-05-2024వ తేది రోజున ఉదయం 11:00 గంటలకు మీరుకాని మీ తరపు న్యాయవాది ద్వారా కాని హాజరై మీకు ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకోవలెను. లేని యెడల సదరు డిస్‌ప్యూట్ దావా కేసు మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా : 17-05-2024

బై ఆర్డర్ ఆఫ్ ది డిప్యూటి రిజిస్ట్రర్ ఆఫ్ చిట్స్/ఆర్థిఎట్రేటర్, నంద్యాల.

మహారాజశ్రీ డిప్యూటి రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ఆర్థిఎట్రేటర్ నంద్యాల.

DRN/CF No. 08/2024

మెస్సర్స్ శ్రీరామ్ రాఘవేంద్ర చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్ కర్నూలు బ్రాంచి ... డిస్‌ప్యూటెంట్

వర్సెస్

T. Subbaiah మరియు 3 ఇతరులు ...అపొనెంట్స్

అపొనెంట్స్ 1 & 3 గురికి నోటీసులు

Opponents :

1. T. Subbaiah, S/o. T. Naganna, H.No. 25-227-A, Sanjeeva Nagar, Nandyal.

3. I. Nageswara Reddy, S/o. I. Rama Subba Reddy, School Assistant, Z.P.H. School, Konidedu Village, Panyam Mandal, Nandyal District.

...అపొనెంట్స్

డిస్‌ప్యూట్ బాకీమొత్తం రూ. 14,94,770/- రాబట్టుకొనుటకుగాను మీపైన దాఖలు చేసిన డిస్‌ప్యూట్‌లో 1&3వ అపొనెంట్స్ అయిన మీరు 17-05-2024వ తేది రోజున ఉదయం 11:00 గంటలకు మీరుకాని మీ తరపు న్యాయవాది ద్వారా కాని హాజరై మీకు ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకోవలెను. లేని యెడల సదరు డిస్‌ప్యూట్ దావా కేసు మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా : 17-05-2024

బై ఆర్డర్ ఆఫ్ ది డిప్యూటి రిజిస్ట్రర్ ఆఫ్ చిట్స్/ఆర్థిఎట్రేటర్, నంద్యాల.

మహారాజశ్రీ ఆళ్లగడ్డ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S. No.237/2014

1) పగడల నరసింహులు,
S/o. నరసింహులు,
వయస్సు 19 సం॥,
పెద్ద కంబలూరు గ్రామం,
రుద్రవరం మండలం, కర్నూలు జిల్లా.
(నంద్యాల జిల్లా) వగైరాలు. ...వాదులు

V/S

1) గుల్ల శేఖర్,
S/o. లేట్ శేఖర్, హిందూ,
శ్రీరంగాపురం గ్రామం,
రుద్రవరం మండలం,
కర్నూలు జిల్లా. (నంద్యాల జిల్లా) ...5వ ప్రతివాది

5వ ప్రతివాదికి దావా సమన్లు

వాదులు, ప్రతివాది అయిన నీపై డిక్లరేషన్ కోరి దావా దాఖలు చేసి ఉన్నందున సదరు దావాలో నీ యొక్క హాజరు నిమిత్తం 09-05-2024 వ తేదీన ఉదయం 10:30 గంటలకు పై కోర్టులో నీవు స్వయంగా కానీ మీ వకీలు ద్వారా కానీ హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేని యెడల నీకు పరోక్షంగా దావా తీర్మానించెదరు.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా : 09-05-2024

బి.నీలకంఠేశ్వరం,
కె.వెంకటేశ్వర్లు,
వాదుల తరపున అడ్వకేట్స్,
ఆళ్లగడ్డ.

మహారాజశ్రీ ఆళ్లగడ్డ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

CR. I. P. No.1/2020

1) సారెడ్డి ఓబుల రెడ్డి,
S/o. కొండారెడ్డి,
వయస్సు 67 సం॥,
హిందూ, వ్యవసాయం,
H.No.1-114/1, యల్లమ్మ పేట,
యర్రగుంట్ల గ్రామం, సిరివెళ్ల మండలం,
కర్నూలు జిల్లా. (నంద్యాల జిల్లా). ...పిటీషనర్

V/S

1) సంగిరెడ్డి బాలిరెడ్డి,
S/o. చిన్న వెంకటరెడ్డి,
వయస్సు 35 సం॥,
హిందూ, వ్యాపారం,
H.No.1, చెన్నూరు గ్రామం,
సిరివెళ్ల మండలం, కర్నూలు జిల్లా.
(నంద్యాల జిల్లా). ...1వ రెస్పాండెంట్

1 వ రెస్పాండెంట్ కు I. P. నోటీసులు

పిటిషనర్, రెస్పాండెంట్ అయిన నీపై క్రెడిటర్ I.P. దాఖలు చేసి ఉన్నందున సదరు I.P. లో నీ యొక్క హాజరు నిమిత్తం 10-05-2024 వ తేదీన ఉదయం 10:30 గంటలకు పై కోర్టులో నీవు స్వయంగా కానీ మీ వకీలు ద్వారా కానీ హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేని యెడల నీకు పరీక్షగంగా పిటిషన్ తీర్మానించెదరు.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా : 10-05-2024

బి.నీలకంఠేశ్వరం,
కె. వెంకటేశ్వర్లు,
వాదుల తరపున అడ్వకేట్స్,
ఆళ్లగడ్డ.

టిడిపిలోకి 100 కుటుంబాలు

ప్రజాశక్తి - బనగానపల్లె

పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బనగానపల్లె మండలం దేవనగర్, కోవెలకుంట్ల మండలం కలుగొట్ల గ్రామానికి చెందిన 100 కుటుంబాలు వైసిపిని వీడి టిడిపిలో ఆదివారం చేరారు. టిడిపి నాయకులు, మాజీ ఎంపీపీ అంబాలా రామ కృష్ణ రెడ్డి, చల్లా మద్దిరేటి, పల్లెపు శంకర్, మండ్ల రామ కృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో పలుకురు నుంచి గౌండ పీరన్న, దండగల వెంకటస్వామి, మంజుల గజ్జన్న, దూదేకుల చిన్న హుస్సేని, దూదేకుల సిద్దయ్య దూదేకుల దస్తగిరి, వజ్జే సోమన్న, రోగి హుస్సేని, దేవనగర్ నుంచి దెరంగుల మద్దిలేటి, మంజుల సాలన్న, దెరంగుల సుబ్బా రాయుడు, దెరంగుల బ్రహ్మయ్య తదితర 60 కుటుంబాలు వైసిపిని వీడి టిడిపిలో చేరారు. అలాగే కోవెలకుంట్ల మండలం కలుగొట్ల గ్రామానికి చెందిన గంగుల చంద్ర శేఖర్ రెడ్డి, చిన్నమి గారి బాల శేఖర్, భూపాల్, కొత్తమిద్ది బాలయ్య, దూదేకుల బాల హుస్సేని, ఇగదదీన్ని వెంకట సుబ్బయ్య, గాటుకూరి రమణయ్య, గుండాల దొరస్వామి, గుండాల ఏమోన్, చాకలి సుబ్బ రామయ్య చాకలి బంగారయ్య, వెంకట సుబ్బయ్య తదితర 40 కుటుంబాలు వైసీపీని వీడి మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి సమక్షంలో టిడిపిలో చేరారు. వీరికి బీసీ జనార్ధన్ రెడ్డి టీడీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీసీ జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. 10 రోజులు కష్టపడి అందరం కలిసికట్టుగా ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో టిడికి ఓటు వేయించి చంద్రబాబును ముఖ్యమంత్రి చేసుకుందామని కోరారు.

వైసిపి నాయకులు టిడిపిలో చేరిక : పట్టణంలోని టిడిపి కార్యాలయంలో పెద్ద పీర్ల చావిడి వీధికి చెందిన వైసిపి నాయకులు, మహిళలు మాజీ ఎమ్మెల్యే టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బీసీ జనార్ధన్ రెడ్డి సతీమణి బీసీ ఇందిరారెడ్డి సమక్షంలో ఆదివారం టిడిపిలో చేరారు. పార్టీలో చేరిన కొడపేట పెద్ద పీర్ల చావిడి వీధికి చెందిన బాషా, రెహమాన్, అన్వర్ ,జుబేదా, సైనాజ్, నబిష, షేహ్నావలి, అమదా, జైన బి తదితరులకు బీసీ ఇందిరా రెడ్డి టీడీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

మాజీ ఎమ్మెల్యే బీసీ.జనార్ధన్ రెడ్డి సమక్షంలో టిడిపిలో చేరుతున్న వైసిపి నాయకులు

అభివృద్ధిని చూసి ఓటెయ్యండి

- మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి

ప్రజాశక్తి - బేతంచర్ల

డోన్ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని చూసి ప్రజలు ఓటు వేయాలని, అభివృద్ధి చేసిన వైసిపి మరోసారి గెలిపించాలని డోన్ ఎమ్మెల్యే మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి కోరారు. ఆదివారం బేతంచర్ల మండలం ఆర్ఎస్ రంగాపురం గ్రామంలో మంత్రి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, సర్పంచ్ గుమ్మగాళ్ల రాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రోడ్ షోలో ఆయన మాట్లాడారు. టిడిపి నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. వైసిపి అభ్యర్థులను ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వై మోహన్ రెడ్డి, ఎంపీటీసీ నాగశేషు, ఉప సర్పంచ్ సత్యం రెడ్డి, వైసిపి నాయకులు బాబు రెడ్డి, బుగ్గన చంద్రారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, కుంచే తిరుమలేశ్వర్ రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి

టిడిపిలోకి 50 వైసిపి కుటుంబాలు

ప్రజాశక్తి- దేవనకొండ

మండలంలోని పి.కోటకొండ గ్రామానికి చెందిన 50 వైసిపి కుటుంబాలు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి వీరభద్ర గౌడ్ సమక్షంలో టిడిపిలో చేరాయి. ఆదివారం గ్రామానికి చెందిన కౌలుట్ల స్వామితో పాటు వారికి సంబంధించిన 10 కుటుంబాలు, మాల వీధికి సంబంధించిన 20 కుటుంబాలు, ఎస్సీ కాలనీకి చెందిన 20 కుటుంబాలు వైసిపిని వీడి టిడిపిలో చేరాయి. టిడిపి నాయకులు మల్లెపల్లి రంగడు, కప్పట్రాళ్ల మల్లికార్జున, సి.రామాంజనేయులు, పాడే అంజినయ్య, లారీ కిట్టు, మిన్నాళ్లగారి లక్ష్మణ స్వామి, వై.వెంకటేష్, ఎం.రంగడు, దుబ్బనగరిస్తి రామలింగడు, కురువ రామలింగడు, వై.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

టిడిపిని వీడి వైసిపిలో చేరిక

ప్రజాశక్తి - బనగానపల్లె

పట్టణంలోని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి నివాసంలో వివిధ గ్రామాలకు చెందిన టిడిపి నాయకులు ఎమ్మెల్యే వైసీపీలో ఆదివారం చేరారు. వైసిపిలో చేరిన కాపులపల్లె ఆవుల పుల్లారెడ్డి, ఆవుల బాల గుర్రెడ్డి , నామాల శ్రీనివాసులు, పాణ్యం ఇబ్రహీం, బుగ్గిడ్డి వెంకట శ్రీనివాసులు, మిద్దె చిన్నఓబులేసులకు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో కాపులపల్లె వైసిపి నాయకులు నామాల మహేష్, బాల తిమ్మారెడ్డి, కాట్రెడ్డి మద్దిలేటి రెడ్డి, సాదిక్ హుస్సేన్, బోజ్జయ్య, నామాల వెంకటస్వామి, బేగరి చిన్న చెన్నయ్య, ప్రతాప్, రఫీ, తదితరులు పాల్గొన్నారు. అలాగే జోలపురం గ్రామానికి చెందిన చాకలి వెంకట రమణ, చాకలి రవి, చాకలి ఆనంద్, చాకలి మనోహర్, బందేల రవి,తెలుగు బాలన్న,ఇటిక్యాల నాగరాజు, జ్ఞగు లాజర్‌లు టిడిపిని వీడి ఎమ్మెల్యే సమక్షంలో వైసీపీలో చేరారు. అలాగే యనకండ్ల గ్రామానికి చెందిన 400 కుటుంబాలు టిడిపిని వీడి వైసిపిలో చేరారు. వీరికి ఎమ్మెల్యే వైసీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సమక్షంలో వైసిపిలో చేరుతున్న టిడిపి నాయకులు

చంద్రబాబు కుయుక్తులకు కాలం చెల్లింది : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కుయుక్తులకు ఇక కాలం చెల్లిందని, ఎవరెన్ని కుట్రలు పన్నిన్నా ప్రజలు జగనన్న వైపే ఉన్నారని నంద్యాల వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం నంద్యాల పట్టణంలోని 18వ వార్డులో మాజీ మున్సిపల్ వైస్ఛైర్మన్, స్థానిక వార్డు కౌన్సిలర్ దేశం సులోచన, నాయకులు దేశం సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, ఎంపీ పోచ బ్రహ్మానందరెడ్డిలు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ నెల 13న జరగనున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి వేయించి మరోసారి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. రాష్ట్ర బెస్ట్ సంఘం డైరెక్టర్ చంద్రశేఖర్, టిపి మధుసూదన్ రెడ్డి, వార్డు నాయకులు గోవింద్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, లాల్జి, అజయ్ నాయుడు, రవి నారాయణరెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, గోపాల్ రెడ్డి, కుమార్ రెడ్డి, సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రచారంలో ఓట్లు అభ్యర్థిస్తున్న వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి

ఆత్మకూరు అభివృద్ధి చెందాలంటే

టిడిపిని ఆదరించాలి

- మాజీ మంత్రి ఏరాసు, మాజీ ఎమ్మెల్యే బుడ్డా

ప్రజాశక్తి - ఆత్మకూర్

ఆత్మకూరు పట్టణం అభివృద్ధి చెందాలంటే శ్రీశైలం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బుడ్డా రాజశేఖర్ రెడ్డి విజయం సాధించాలని, రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ప్రభుత్వం అధికారంలోకి రావాలని మాజీ మంత్రి ఏరాసు ప్రతాపరెడ్డి, మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆత్మకూరు పట్టణంలోని నంద్యాల బర్మింగ్ నుండి వారు ఎన్నికల ప్రచారం రోడ్ షో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వాలలోనే సంగమేశ్వరం బ్రిడ్జి మంజూరు అయిందని, టిడిపి రాష్ట్రంలో అధికారంలోకి వస్తే జడ్చర్ల నుండి నంద్యాలకు రైల్వే ట్రాక్‌ను మంజూరు చేయించే బాధ్యత పార్టీ తీసుకుంటుందని అన్నారు. ఈ ఐదు సంవత్సరాల పాలనలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు కుంటు పడ్డాయన్నారు. ఆ అభివృద్ధి కార్యక్రమాలను తిరిగి ప్రారంభించి పూర్తి చేయాలంటే టిడికికే సాధ్యమవుతుందన్నారు. ఎన్నికల్లో ముస్లిం మైనార్టీలు ప్రజలు పెద్ద ఎత్తున సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. శ్రీశైలం నియోజకవర్గంలో టిడిపి విజయం తథ్యమన్నారు.ఆయా వార్డుల నాయకులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

రోడ్ షోలో మాట్లాడుతున్న ఏరాసు, బుడ్డా

మోడీ నిరంకుశ పాలనకు చరమగీతం

- కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి రాంపుల్లయ్య యాదవ్

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

మోడీ నిరంకుశపాలన దేశ ప్రజలు చరమగీతం పాడబోతున్నారని ఈ ఎన్నికలతో మోడీ పాలన ముగుస్తుందని కర్నూలు ఎంపి అభ్యర్థి లక్ష్యాలు పీజీ రాంపుల్లయ్య యాదవ్ అన్నారు. కర్నూలు నగరం నందలి 50, 51వ వార్డుల నందు లక్ష్యాలు పీజీ రాంపుల్లయ్య యాదవ్ , కర్నూలు ఆసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి షేక్ జిలాని బాషతో కలిసి ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ప్రధాని మోదీ పది సంవత్సరాల్లో చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు ఏవి అమలు చేయకపోవడం దేశంలో ఏ ప్రధాని చేయని అప్పులు మోదీ అప్పులు చేశారన్నారు. నాటి కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రాజెక్టులు, విద్యాసంస్థలు, ప్రభుత్వ రంగ సంస్థలను స్థాపిస్తే వాటిని ప్రైవేట్ పరం చేస్తున్నారన్నారు. కేవలం అంబానీ, అదానీలకు మాత్రమే దేశ సంపదను దోచిపెడుతున్నాడని, కనుక దేశ ప్రజలు వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వాన్ని తరిమేసి కాంగ్రెస్ పాలనను కోరుకుంటున్నారని అభిప్రాయపడ్డారు. డిసిసి ప్రధాన కార్యదర్శి కె. సత్యనారాయణ గుప్త, జిల్లా సేవాదళ్ మహిళా అధ్యక్షురాలు ఎ. వెంకట సుజాత కాంగ్రెస్ నాయకులు లోకనాథ్ యాదవ్, ప్రవీన్ యాదవ్, షేక్ మాలిక్ బాష పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న రాంపుల్లయ్య యాదవ్

కర్నూలు ఎమ్మెల్యేగా భరత్‌ను ఆశీర్వదించండి

- శాసనమండలి మాజీ ఛైర్మన్ ఎంఏ.షరీఫ్

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

కర్నూలు ఎమ్మెల్యేగా టిజి భరత్ ను ఆశీర్వదించాలని శాసనమండలి మాజీ ఛైర్మన్ ఎంఏ. షరీఫ్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. టిజి భరత్ కార్యాలయంలో బండిమెట్ట ప్రాంతానికి చెందిన యువకులు వైసిపిని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. శాసనమండలి మాజీ ఛైర్మన్ షరీఫ్, టిజి భరత్‌లు యువకులకు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం షరీఫ్ మాట్లాడుతూ వైసిపి చేసిన అభివృద్ధి ఏమీలేదని, అందుకే 4 శాతం రిజర్వేషన్లు తీసేస్తారని బిజెపిని అడ్డం పెట్టుకొని ఓట్లు కొల్లగొట్టాలని చూస్తోందని మండిపడ్డారు. 4శాతం రిజర్వేషన్ల గురించి ముస్లింలు ఆందోళన చెందాల్సిన అవసరమే లేదన్నారు. తాము రాష్ట్ర అభివృద్ధి కోసమే బీజేపీతో పొత్తు పెట్టుకున్నట్లు స్పష్టం చేశారు. ఎపి అప్పుల్లో ఉందన్నారు. రాష్ట్రానికి ఆదాయం రావాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి అవ్వాల్సిన అవసరం ఉందన్నారు. ఆయన నాయకత్వంలోనే రాష్ట్రానికి పరిశ్రమలు, ఐటి కంపెనీలు పెట్టేందుకు పెట్టుబడిదారులు ముందుకు వస్తారని తెలిపారు. ఎపికి రాజధాని లేదని.. చంద్రబాబు ఉంటే అమరావతి నిర్మాణం పూర్తయ్యేదని పేర్కొన్నారు. 125 నుండి 130 సీట్లతో తాము గెలవబోతున్నట్లు షరీఫ్ చెప్పారు. కర్నూలులో ముస్లింలు ఎక్కువగా ఉన్నారని.. టిడిపిలో చేరిన ప్రతి ఒక్కరూ వీధివీధికి వెళ్లి ప్రజలకు వాస్తవాలు చెప్పి చైతన్యం తీసుకురావాలని సూచించారు. టిజి భరత్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. పార్టీలో చేరిన వారిలో ముజాహిద్, జుబేర్, జిబ్రామ్, తదితరులు ఉన్నారు.

మాట్లాడుతున్న శాసనమండలి మాజీ ఛైర్మన్ ఎంఏ.షరీఫ్

మాట్లాడుతున్న టిడిపి నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి

బాబు వస్తే జాబులు కురువుండవు : టిడిపి

ప్రజాశక్తి - సి బెళగల్

ఎపిలో బాబు ముఖ్యమంత్రిగా గెలిపిస్తే నిరుద్యోగ యువతకు జాబులు కరవు ఉండబోవని జిల్లా టిడిపి నాయకులు విష్ణవర్ధన్‌రెడ్డి, కోడుమూరు అభ్యర్థి బొగ్గుల దస్తగిరి అన్నారు. ఆదివారం మండలంలోని మారందొడ్డి, బ్రాహ్మణ దొడ్డి, వై.కొట్టాల గ్రామాల్లో ఆయా నాయకులు పెద్ద సోమప్ప, జెక్కెయ, వడ్డే పెద్ద లక్ష్మన్న, వడ్డే చిన్న లక్ష్మన్న, వెంకటేశ్వర్లు తదితరుల సమక్షంలో ఇంటింటా ప్రచారం చేశారు. ఇక్కడే సూపర్ సిక్స్ పథకాలు పేదలకు వరమని వచ్చే ఎన్నికల్లో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా బొగ్గుల దస్తగిరి, ఎంపీ అభ్యర్థి బస్తిపాటి నాగరాజును గెలిపించాలని ఈ సందర్భంగా ప్రజలను కోరారు.

సూపర్ సిక్స్ పథకాలతో సంక్షేమం, అభివృద్ధి

- టిడిపి సీనియర్ నాయకులు

ప్రజాశక్తి - నందవరం

టిడిపి ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలతో ప్రతి ఇల్లు సంక్షేమం, అభివృద్ధితో కళకళలాడుతుందని టిడిపి సీనియర్ నాయకులు తెలిపారు. ఆదివారం ముగతి గ్రామంలో ప్రతి ఇంటికీ వెళ్లి టిడిపి ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఎపికి చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న ఐదేళ్ల రాష్ట్ర అభివృద్ధి పథంలో నడిస్తే, జగన్ ముఖ్యమంత్రి అయ్యాక అభివృద్ధిలో 20 ఏళ్ల వెనుకబడిందని తెలిపారు. రాష్ట్రంలో నిరుద్యోగ యువకులు నోటిఫికేషన్ లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని చెప్పారు. అధిక ధరలతో సామాన్యులు ఆర్థిక ఇబ్బందుల్లో దేశాయ్, గోపాల్, రైస్ మిల్ నారాయణ రెడ్డి, కూరుకుపోయారన్నారు. అన్ని సమస్యల పరిష్కారానికి మరోసారి టిడిపి అధికారంలోకి రావాలని తెలిపారు. ఎమ్మెల్యేగా బీవీ.జయ నాగేశ్వర రెడ్డికి, ఎంపీగా నాగరాజుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. బీవీ ఎమ్మెల్యేగా గెలిస్తేనే గ్రామాల్లో తాగునీరు, డ్రెయినేజీలు, రోడ్లు అన్ని అభివృద్ధి పనులు జరుగుతాయని తెలిపారు. టిడిపి సీనియర్ నాయకులు ఈరన్న గౌడ్, మాధవ రావు

ప్రచారం నిర్వహిస్తున్న టిడిపి నాయకులు

టిడిపితోనే గ్రామాలాభివృద్ధి

- టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి రాఘవేంద్ర రెడ్డి

ప్రజాశక్తి - కౌతాళం

టిడిపితోనే గ్రామాలాభివృద్ధి సాధ్యమని టిడిపి మండలాయం ఎమ్మెల్యే అభ్యర్థి రాఘవేంద్ర రెడ్డి, సురేష్ నాయుడు తెలిపారు. ఆదివారం కామవరం, ఉరుకుంద, చూడి, వల్లూరు, హేళ్ళి పాదలకుంట, మధిర, సులేకేరి, బంటకుంట గ్రామాల్లో ప్రచార రథయాత్రను కొనసాగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. గ్రామాల్లో తాగునీరు కూడా అందించని నాయకులు అవసరమా అని ప్రశ్నించారు. ఏ గ్రామానికి వెళ్లినా మహిళలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారన్నారు. టిడిపి అధికారంలోకి వస్తే మొదటి ప్రాధాన్యతగా నీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. సూపర్ సిక్స్ పథకాలతో ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతామని చెప్పారు. వైసిపి నాయకులు దోచుకోవడం తప్ప ఎక్కడా అభివృద్ధి చేయలేదని విమర్శించారు.

వైసిపి నుంచి టిడిపిలో చేరిక : మండలంలోని కామవరం, కుంబలనూర్ గ్రామానికి చెందిన వైసిపి నాయకులు టిడిపిలో చేరారు. గ్రామ నాయకులు తిక్కయ్య ఆధ్వర్యంలో అక్కర్, హుస్సేన్‌తో పాటు మరి కొంతమంది, కుంబలనూరు గ్రామానికి చెందిన వీరతోపాటు మరి కొంతమందికి రాఘవేంద్ర రెడ్డి, సురేష్ నాయుడు పార్టీ కండువా వేసి టిడిపిలోకి ఆహ్వానించారు. టిడిపి నాయకులు చెన్న బసప్ప, అడివప్ప గౌడ్, వెంకటపతి రాజు, పిప్పు సుల్తాన్, కొట్టేష్ గౌడ్, రాజానందు, సురేంద్ర, చిరంజీవి, నరసన్న, రంగస్వామి, కర్రి మౌలా, ఈరన్న, సిద్ద, టిడిపి నాయకులు రామకృష్ణ, హనుమంతు, మహబూబ్, జనసేన నాయకులు రామాంజనేయులు పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

నెరవేర్చగల హామీలే ఇస్తున్నాం

- వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బాలనాగిరెడ్డి

ప్రజాశక్తి - పెద్దకడబూరు

ప్రజలకు చేయగలిగిన హామీలనే ఇస్తున్నామని, అధికారం కోసం టిడిపి నేత చంద్రబాబులా అబద్దాలు చెప్పడం రాదని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి వై.బాలనాగిరెడ్డి, కర్నూలు ఎంపీ అభ్యర్థి బివై.రామయ్య తెలిపారు. ఆదివారం మండలంలోని జాలవాడి, కమ్మవలిన్ని, నాగలాపురం, బసలదొడ్డి, చిన్నతుంబళం, కల్లుకుంట, పెద్దకడబూరు గ్రామాల్లో ప్రచారంలో భాగంగా రోడ్డు షో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ప్రజా సంక్షేమం కోసం ఇచ్చిన మాటకు కట్టుబడే పార్టీ వైసిపి అని తెలిపారు. ఎవరెన్ని కుట్రలు చేసినా ప్రజలు తమవైపే ఉన్నారని, తమ విజయాన్ని ఎవరూ ఆపలేరని చెప్పారు. ప్రజాబలంతో అత్యధిక మెజార్టీతో వైసిపి ఎమ్మెల్యే ఎంపీ అభ్యర్థులుగా విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. వైసిపి మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పురుషోత్తం రెడ్డి, నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, రవిచంద్రారెడ్డి, మాజీ ఎంపిపి రఘురాం, విజయేంద్ర రెడ్డి, గజేంద్ర రెడ్డి, సర్పంచి రామాంజనేయులు, అంజినయ్య, శివ, వెంకటేష్, బుడ్డా శివరాం, లంకారెడ్డి, వీరేష్, యోహాను, హనుమంత రెడ్డి, సత్యనారాయణ, ముక్కరన్న, అభ్రప్ప పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బాలనాగిరెడ్డి

అందుబాటులో ఉంటా.. ఆదరించండి...

- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి రమేష్ యాదవ్

ప్రజాశక్తి - ఆదోని

స్థానికుడైన తనను ఎమ్మెల్యేగా ఆశీర్వదిస్తే అందుబాటులో ఉండి గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఇండియా వేదిక బలపరిచిన కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి రమేష్ యాదవ్ తెలిపారు. ఆదివారం పట్టణంలోని హనుమాన్ నగర్, నిజాముద్దీన్ కాలనీలో, గణేకల్లు పెద్దతుంబలం గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. రమేష్ యాదవ్ బృందానికి స్థానికులు బాణసంచా పేలుస్తూ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రమేష్ యాదవ్ మాట్లాడారు. వైఎస్.రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలోనే ఇందిరమ్మ గృహకల్ప పథకం కింద ప్రతి పేదవాడికీ ఇల్లు నిర్మించి ఇచ్చారని గుర్తు చేశారు. అప్పట్లోనే ఉపాధి హామీ పథకం కింద పనులు కల్పించి వలస నివారణకు కృషి చేశారని పేర్కొన్నారు. ప్రస్తుత ప్రభుత్వాలు పేదలను విస్మరించి ధనార్జనే ధ్యేయంగా పాలన సాగిస్తున్నాయని విమర్శించారు. నియోజకవర్గంలో రాజకీయ నాయకులు కుమ్ములెక్కి వాటాలు పంచుకునేందుకే మొగ్గుచూపుతున్నారని మండిపడ్డారు. కొత్తవాడైన తనను ఆదరించాలని కోరారు. తాను ఎమ్మెల్యేగా గెలిస్తే సొంతనిధి కొరత లేకుండా అన్ని గ్రామాల చెరువులు నింపిస్తామని తెలిపారు. రెండు పంటలకు సాగునీరందించి వ్యవసాయం దండగ కాదని పండగ అని నిరూపిస్తామని వివరించారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసే తన సత్తా ఏమిటో చూపిస్తామన్నారు. సిపిఎం మండల నాయకులు వీరారెడ్డి మాట్లాడుతూ... ఉపాధి హామీ చట్టం కింద పనులు కల్పించకపోవడంతో ఇక్కడ ఉండలేక పనుల్లేక హైదరాబాద్, బెంగళూరు వలస వెళ్తున్నారని తెలిపారు. చేసిన పనికి కూడా సకాలంలో వేతనాలు ఇవ్వకుండా ప్రభుత్వం చోద్యం చూస్తోందని మండిపడ్డారు. ఆదోనిలో ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, ఇండియా వేదిక బలపరిచిన కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి రమేష్ యాదవ్ గెలుపునకు కృషి చేస్తామని తెలిపారు. రైతుసంఘం జిల్లా అధ్యక్షులు వెంకటేశులు, సిపిఐ నాయకులు కల్లుబావి రాజు, సుదర్శన్, కాంగ్రెస్ నాయకులు దిలీప్ ధోశ, సాయినాథ్, దేవిశెట్టి వీరేష్, మారుతి, నరసింహ ఉన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న రమేష్ యాదవ్

ఎమ్మిగనూరును ఆదర్శంగా తీర్చిదిద్దుతాం

- వైసిపి అభ్యర్థి బుట్టా రేణుక

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

ఎమ్మిగనూరు నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక తెలిపారు. ఆదివారం పట్టణంలోని పెద్ద పార్కు నుంచి వైఎన్ఆర్ సర్కిల్, సోమప్ప సర్కిల్, గాంధీ సర్కిల్, షరాఫ్ బజార్, సీలకంరేశ్వర స్వామి దేవాలయం, సోమేశ్వర టాకీస్, శ్రీనివాస్ టాకీస్, ఇంద్రానగర్, కురగాయల మార్కెట్, శివ టాకీస్ సర్కిల్ మీదుగా భారీ రోడ్డు షో నిర్వహించారు. ఈ సందర్భంగా బుట్టా రేణుక మాట్లాడారు. నియోజకవర్గంలో వ్యాపారులకు, రైతులకు ఎటువంటి ఇబ్బంది కలుగకుండా అన్ని విధాలుగా సహాయం, సహకారాలు అందిస్తామని తెలిపారు. అవినీతికి తావు లేకుండా చేస్తామన్నారు. పట్టణంలో నీటి ఎద్దటి లేకుండా శాశ్వత పరిష్కారం చేస్తామని, చేనేతలను అన్ని విధాలుగా ఆదుకున్న ఘనత జగన్ ప్రభుత్వానికే దక్కుతుందని తెలిపారు. ఎన్నికల ముందు మాత్రమే చంద్రబాబుకు చేనేతలు గుర్తొస్తారని, కనీసం చంద్రబాబు మేనిఫెస్టోలో కూడా చేనేతల గురించి ఎక్కడా ప్రస్తావించలేదని చెప్పారు. టెక్స్‌టైల్స్ పార్కు నిర్మిస్తామని.. చేనేతలను ఆదుకుంటామంటూ బాబు చెప్పే కల్లబొల్లి మాటలను ప్రజలు నమ్మరని తెలిపారు. ప్రజలకు అభివాదం చేస్తూ.. షాప్ షాప్ తిరుగుతూ తమ తల్లికి ఓటు వేయాలని బుట్టా రేణుక కుమారుడు బుట్టా ప్రతుల్, కోడలు బుట్టా సాహితీ ప్రచారం నిర్వహించారు. కర్నూలు ఎంపీ అభ్యర్థి బివై.రామయ్య మాట్లాడుతూ... ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుకకు, తనకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. వైసిపి సీనియర్ నాయకులు ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి, రాష్ట్ర లింగాయత్ కార్పొరేషన్ ఛైర్మన్ వై.రుద్రగౌడ్, మండల అధ్యక్షులు బీఆర్.బసిరెడ్డి రెడ్డి మాట్లాడుతూ... చెన్నకేశవరెడ్డి బలపరిచిన ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుకకు, కర్నూలు ఎంపీ అభ్యర్థి బివై.రామయ్యకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

వైసిపిలో చేరిక

వైసిపి కార్యాలయంలో ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక, బుట్టా శివ నీలకంఠ సమక్షంలో వైసిపి కడివెల్ల నాయకులు, మాజీ సర్పంచి కృష్ణ ఆధ్వర్యంలో బీజెపి నాయకులు బసిరెడ్డి, మునెప్ప, మన్నూరప్ప, రాముడు, లక్ష్మన్న, రంగన్నతో పాటు సుమారు 100 మంది వైసిపిలో చేరారు.

రోడ్ షోలో మాట్లాడుతున్న బుట్టా రేణుక, బివై.రామయ్య

ఎన్నికల ప్రచారం చేస్తున్న మండల అధ్యక్షులు నాగిరెడ్డి

ప్రాతకోటలో వైసిపి ప్రచారం

ప్రజాశక్తి - పగిడ్యాల : మండలంలోని ప్రాతకోట గ్రామంలో మాజీ జెడ్పిటిసి, వైసీపీ మండల అధ్యక్షులు పుల్యాల నాగిరెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటా తిరిగి నందికొట్కూరు ఎమ్మెల్యే వైసిపి అభ్యర్థి ధారా సుధీర్‌కు, ఎంపీ అభ్యర్థి పోచా బ్రహ్మానందరెడ్డిలను గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఉపాధ్యాయురాలు మృతి

- నివాళ్లులర్పించిన బైరెడ్డి శబరి

ప్రజాశక్తి - మహానంది

మహానంది మండలం తిమ్మాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సీనియర్ తెలుగు పండితురాలు, ప్రసిద్ధ రచయిత్రి, సాహిత్య ఉపన్యాసకురాలు భవాని లీలావతమ్మ (58) తెలంగాణ రాష్ట్రం జడ్చర్ల వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. విషయం తెలిసిన నంద్యాల టీడీపీ ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరి ఆదివారం ఆమె భౌతికకాయానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం బైరెడ్డి శబరి మాట్లాడుతూ తిమ్మాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2017 నుంచి భవాని లీలావతమ్మ పని చేస్తున్నారని, ఉభయ తెలుగు రాష్ట్రాల్లో జరిగిన ప్రపంచ తెలుగు మహాసభల్లోనూ పాల్గొని కవిత రచనల ప్రతులను ఆవిష్కరింపజేశారని తెలిపారు. ఆమె మరణం ఉపాధ్యాయలోకానికి, సాహిత్య లోకానికి తీరని లోటన్నారు.

ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించండి : సిపిఎం, సిపిఐ

ప్రజాశక్తి - ఆత్మకూర్

శ్రీశైలం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సయ్యద్ ఇస్మాయిల్, నంద్యాల ఎంపీ అభ్యర్థి లక్ష్మీ నరసింహ యాదవ్‌లను గెలిపించాలని సిపిఎం, సిపిఐ నాయకులు ఓటర్లను కోరారు. ఆదివారం ఆత్మకూరు పట్టణంలో కాంగ్రెస్, సిపిఎం, సిపిఐల ఆధ్వర్యంలో రోడ్ షో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి లక్ష్మీ నరసింహ యాదవ్, ఎమ్మెల్యే అభ్యర్థి సయ్యద్ ఇస్మాయిల్, సిపిఎం పట్టణ కార్యదర్శి రణధీర్, సిపిఐ కార్యదర్శి ప్రతాప్ తదితరులు మాట్లాడారు. ఈ ఎన్నికల్లో బిజెపికి మద్దతిస్తున్న రాష్ట్రంలోని టిడిపి, జనసేన, వైసిపిలను ఓడించాలన్నారు. ఇండియా వేదిక అభ్యర్థులను హస్తం గుర్తు ఓటు వేసి గెలిపించాలని

మాట్లాడుతున్న సిపిఎం పట్టణ కార్యదర్శి రణధీర్

కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉచిత లలిత కళలు, క్రీడా శిక్షణ శిబిరం ప్రారంభం

ప్రజాశక్తి - నంద్యాల

కళారాధన సాంస్కృతిక సంస్థ నంద్యాల ఆధ్వర్యంలో ఉచిత లలితకళల, క్రీడల వేసవి శిక్షణ శిబిరాన్ని ఆదివారం స్థానిక కేఎస్ఎం పురపాలక పాఠశాల ఆవరణలో లాంఛనంగా ప్రారంభించారు. కళారాధన అధ్యక్షులు డాక్టర్ మధుసూదనరావు మాట్లాడుతూ వేసవి సెలవులను బాలలు, యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కళలు, క్రీడలు బాలల మానసిక, వ్యక్తిత్వ వికాసానికి దోహదం చేస్తాయన్నారు. ఈ శిక్షణ శిబిరంలో శాస్త్రీయ, ఆధునిక నృత్యం, శాస్త్రీయ, లలిత, వాద్య సంగీతంలో గిటార్, కీబోర్డ్, మిమిక్రీ, వెంట్రిలాక్విజం, చిత్రలేఖనం, చక్కటి చేతిరాత, హస్తకళలు, ఫ్యాబ్రిక్ పెయింటింగ్, పద్య పఠనం, సంస్కృత శ్లోకాలు, చదరంగం, కబడ్డీ, కరాటే, టైక్వాండో, వ్యక్తిత్వ వికాసం వంటి శిక్షణ అంశాలలో 25 మంది కోచ్‌లతో శిక్షణ నిర్వహిస్తున్నామన్నారు. ఈ నెల 25వ తేదీ టౌన్ హాల్‌లో జరిగే ముగింపు ఉత్సవంలో శిక్షణ పొందిన బాలబాలికల చేత

ప్రారంభిస్తున్న డాక్టర్ మధుసూదనరావు

ప్రదర్శనలు ఏర్పాటు, అందరికీ ప్రశంసా పత్రం అందజేస్తామన్నారు. సమావేశంలో యువజన విభాగం అధ్యక్షుడు,శిక్షణ శిబిరం సమన్వయకర్త రంగనాథ్, కోచ్‌లు కళ్యాణి, లలితా సరస్వతి, సుహాసిని, రజాక్, వెంకటేష్ బాబు, శివకుమార్, సుదర్శనం, బాలకృష్ణ, నాగేంద్ర, రామ సుబ్బయ్య, పుల్లయ్య, రాజేంద్ర,రత్నాకర్, గణేష్, సతీష్, మధు, సీతారాం, రాజా, ఆది, రాజ్ కుమార్, తరుణ్, సత్యనారాయణ,మజీద్, ప్రియ చందన, బాలబాలికలు, యువత, తల్లితండ్రులు పాల్గొన్నారు.

ప్రజల పక్షం పోరాడే సిపిఎం అభ్యర్థిని గెలిపించండి

ప్రజాశక్తి - పాణ్యం : ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో టిడిపి, జనసేన, బిజెపి కూటమిని, నిరంకుశ వైసిపిని ఓడించి కాంగ్రెస్, సిపిఐ, ఇండియా వేదిక బలపరిచిన పాణ్యం సిపిఎం అభ్యర్థి డి.గౌస్‌దేశాయ్‌ని సుత్తి, కొడవలి, నక్షత్రం గుర్తుకు అందరూ ఓట్లు వేసి గెలిపించాలని పార్టీ సీనియర్ నాయకులు ఏ.రాజ శేఖర్ కోరారు. ఆదివారం పాణ్యం మండలం తమ్మరాజుపల్లె గ్రామంలో సిపిఎం ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం, సామాజిక న్యాయం కోసం, ప్రజాస్వామ్యం, లౌకికత్వం పరిరక్షణకు సిపిఎం నిరంతరం పోరాడుతుందని తెలిపారు. ప్రజల కోసం పోరాడే పాణ్యం సిపిఎం అభ్యర్థి బి.గౌస్ దేశాయ్‌కి సుత్తి, కొడవలి, నక్షత్రం గుర్తుపై ఓట్లు వేసి వేయించి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు వి.సుబ్బరాయుడు, ప్రసాద్, మధు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

సుబ్బరాయుడు స్వామి సన్నిధిలో సీనియర్ సివిల్ జడ్జి

ప్రజాశక్తి - పాణ్యం : పాణ్యం మండలంలోని ప్రముఖ శైవక్షేత్రం కొత్తూరు సుబ్బారాయుడు స్వామి వారిని నంద్యాల సీనియర్ సివిల్ జడ్జి రాధ రాణి ఆదివారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమెకు ఆలయ ఈఓ రామకృష్ణ, సిబ్బంది సుబ్బారెడ్డి, అర్చకులు నారాయణ స్వామి, సురేష్ శర్మ తదితరులు స్వాగతం పలికారు. పూజల అనంతరం స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

రోకలి బండతో దాడి - వ్యక్తి మృతి

ప్రజాశక్తి - రుద్రవరం : రోకలి బండతో దాడి చేయడంతో కిరణ్ (29) మృతి చెందినట్లు ఎస్సై నిరంజన్ రెడ్డి ఆదివారం తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు.. రుద్రవరం గ్రామానికి చెందిన చిటికెల కిరణ్, ఆయన భార్య చిటికెల ప్రణతికి శనివారం రాత్రి మనస్పర్థలు వచ్చాయి. ఆదివారం ఉదయం చిటికెల ప్రణతి తన అన్న పగిడి శ్రీనుకు ఫోన్ చేసి విషయం చెప్పింది. డబ్ల్యూ కొత్తపల్లి గ్రామం నుండి శీను రుద్రవరం వచ్చి రోకలి బండతో కిరణ్ తలపైన కొట్టడంతో ఎడమ కనతకు రక్త గాయం అయిందన్నారు. దీంతో అతన్ని రుద్రవరంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రథమ చికిత్స చేసిన అనంతరం ఇంటికి వచ్చి పడుకుని అలాగే మృతి చెందాడు. మృతుడి తల్లి చిటికెల భాగ్యమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

సాగునీరు ఇవ్వడంలో ప్రభుత్వం విఫలం : బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి

ప్రజాశక్తి - కొత్తపల్లి

గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న రైతాంగానికి సాగునీరు ఇవ్వడంలో వైసిపి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని ఎర్రమఠం, ముసలమడుగు గ్రామాల్లో ఆయన పర్యటించి మాట్లాడారు. ఈ నెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో నంద్యాల టిడిపి ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు రామ సుబ్బారెడ్డి, పుల్లయ్య గౌడ్, వెంకటరెడ్డి, శివారెడ్డి, నాగ శేషన్న యాదవ్, మహమ్మద్ రఫీ, శ్రీనాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

FORMAT C-1

(DECLARATION ABOUT CRIMINAL CASES)

As per the judgment dated 25th September, 2018 of Hon'ble Supreme court in WP (Civil) No.536 of 2011 (Public Interest Foundation & Ors. VS Union of India & Anr.)

NAME AND ADRESS OF CANDIDATE: **ADINARAYANA REDDY KAPPETA** S/o NARAYANA REDDY KAPPETA D.No. 25-236-7Y1, RAMANATHAREDDY NAGAR, NEAR RYTUBAZAR, NANDYAL.

NAME OF THE POLITICAL PARTY : **NABA BHARATA NIRMANA SEVA PARTY**

NAME OF THE ELECTION : **GENERAL ELECTION TO LEGISLATIVE ASSEMBL, ANDHRA PRADESH**

NAME OF THE COUNSTITUENCY : **139-NANDYAL ASSEMBLY COUNSITUENCY**

I **ADINARAYANA REDDY KAPPETA** a candidate for the above mentioned election declare for public information the following details about my criminal antecedents.

(A) Pending Criminal Cases

SI. NO.	Name of Court	Case No & dated	Status of case(s)	Section(s) of Acts concerned and brief description of offence(s)
1.	JFMC NANDYAL	PRC.37/2023	Pending	Section 147,148,341, 427,307,323, 506,109R/W 149IPC Rioting and others

(B) Details about cases of convention for criminal offences

SI. NO.	Name of Court & date(s) of order(s)	Description of offence(s) & punished imposed	Maximum Punishment Imposed
NO	NO	NO	NO

Sd/- ADINARAYANA REDDY KAPPETA
139-NANDYAL ASSEMBLY COUNSITUENCY

FORMAT C-1

Declaration about Criminal Cases

As per judgment dated 25 September 2018 of Hon'ble Supreme Court of India WP(civil).No.536 of 2011 (Public interest Foundation & Ors. Vs.Union of India and Anr.

Name of the Address of Candidate: **BARAGODLA HUSSAIN BASHA** S/o.B.Hussain Peera, H.No.4-3/H, SC Colony, Kotakandukuru Village, Allagadda Mandal, Nandyal District Andhra Pradesh, Pin code: 518543.

Political Party : **INDIAN NATIONAL CONGRESS**

Name of the Election : **GENERAL ELECTION TO LEGISLATIVE ASSEMBLY, ANDHRA PRADESH**

Name of the Constituency : **134 ALLAGADDA ASSEMBLY CONSTITUENCY**

I, Baragodia Hussain Basha a candidate for the above mentioned election declare for Public information the following details about my criminal and antecedent.

SI. NO.	Case NO. And dated	Status of the Case (s)	Section of the concerned and brief description of offence(s).
1.	SHO of Allagadda Rural P.S. Date of occurrence 01-11-2014 no.158/2014. FIR	Judicial First Class Magistrate Court Allagadda Case transferred Vth Addi District and Sessions Judge Court Tirupati. Summons pending.	u/s 379 IPC and Sec 29(1) (2) (b) of AP Forest Act 1967 and Rule 3 of A.P.Forest Product and Transits Rule 1970 sec 3 of PDPP Act 1984.
2.	3) SHO of Rudravaram P.S. Date of occurrence 26-01-2022 FIR in No.17/2022 SC.No.133/2023.	Trial Pending in Asst Sessions Judge Court Allagadda.	u/s 147, 148, 324, 307, r/w 149 IPC.
3.	SHO of Nandyal Taluka P.S. Date of occurrence 12-09-2015 FIR No.233/2015 in C.C.No.992/2015.	Case transfer to Red Sandal Vth Addl District and Sessions Judge Court Tirupati. Trial pending.	u/s 379 IPC Rule 3 of A.P.Red Sandal possession Rule 1989 and Rule 3 of A.P.Sandal wood and Red Sandal Transist rule 1976 and 20(1) © II, III of A.P.Forest Act 1967 and A.P.Forest Act Rule 29 II (B)-1967

Sd/- BARAGODLA HUSSAIN BASHA
134, ALLAGADDA CONSTITUENCY

జగన్‌తోనే అన్ని వర్గాలకు సమన్యాయం

- విరుపాక్షి సతీమణి రామాంజనమ్మ, వైసిపి మండల కన్వీనర్ జూటూరు మారయ్య

ప్రజాశక్తి - చిప్పగిరి

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డితోనే అన్ని వర్గాలకు సమన్యాయం జరుగుతుందని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బుసినే విరుపాక్షి సతీమణి బుసినే రామాంజనమ్మ, వైసిపి మండల కన్వీనర్ జూటూరు మారయ్య తెలిపారు. ఆదివారం చిప్పగిరి, దొల్తాపురం గ్రామాల్లో జూటూరు మారయ్య, వైసిపి మండల కో కన్వీనర్ సత్తిరెడ్డి, మాజీ సర్పంచి సురేష్ రెడ్డి, కుందనగుర్తి దివాకర్ రెడ్డి, నేమకల్లు సర్పంచి ప్రేమ్ కుమార్, మండలంలోని మహిళలతో కలిసి విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమ న్నారు. సంక్షేమ పథకాలన్నీ మళ్లీ అందాలంటే జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. చంద్రబాబు నాయుడు వస్తే రాష్ట్రంలో వర్షాలు కురవవని తెలిపారు. ప్రకృతి సహకరించక, వర్షాలు రాక, పంటలు పండక, రైతులు అప్పుల బాధలతో అల్లాడుతున్న సంఘటనల చూశామని చెప్పారు. అలాంటి మోసపు చంద్రబాబు వద్దని, జగన్మోహన్ రెడ్డి ముద్దు అని తెలిపారు. వైసిపికి ఓటు వేసి ఆలూరు ఎమ్మెల్యేగా బి.విరుపాక్షిని, కర్నూలు ఎంపీగా బివై.రామయ్యను గెలిపించాలని కోరారు. పెద్దయ్య, రామకృష్ణ, లోకనాథ్, మల్లికార్జున, డేగులపాడు లింగన్న, లాల్ స్వామి, ఓలయ్య, కాజీపురం నాగరాజు, ధర్మకర్త బంగారు తిమ్మప్ప, అంపన్న, హనుమంతు, కేసరి గంగాధర, కేసరి పులికొండ, నరేంద్ర పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న రామాంజనమ్మ, జూటూరు మారయ్య

బాలనాగిరెడ్డి గెలుపును ఎవరూ ఆపలేరు

- ఉరుకుంద ట్రస్టు బోర్డు ఛైర్మన్ నాగరాజుగౌడ్

ప్రజాశక్తి - కౌతాళం

వైసిపి మంత్రాలయం ఎమ్మెల్యే అభ్యర్థి వై.బాలనాగి రెడ్డి గెలుపును ఎవరూ ఆపలేరని ఉరుకుంద ట్రస్టు బోర్డు ఛైర్మన్ నాగరాజు గౌడ్ తెలిపారు. ఆదివారం మండలంలోని ఉరుకుంద, తిమ్మాపురం గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నియోజకవర్గ ప్రజలకు నమ్మకం, ధైర్యం ఇచ్చే ఏకైక నాయకుడు బాలనాగిరెడ్డి అని తెలిపారు. రాంపురం రెడ్డి సోదరులు నిత్యం ప్రజల కష్టాలను తీర్చడానికి తపనపడతారని చెప్పారు. రైతుల కోసం లిఫ్ట్ ఇరిగేషన్లు తీసుకొచ్చినట్లు తెలిపారు. ఎల్ఎల్సి కింద కష్టకాలంలో రైతులకు సాగునీరు అందించిన ఘనత బాలనాగిరెడ్డిదేనని చెప్పారు. రాజకీయాలకతీతంగా ప్రతి కుటుంబానికీ సంక్షేమ పథకాలు అందించినట్లు తెలిపారు. గ్రామాలను అభివృద్ధి చేస్తూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని చెప్పారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలే వైసిపిని గెలిపిస్తాయని తెలిపారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా బాలనాగి రెడ్డిని, ఎంపీగా బివై.రామయ్యను గెలిపించాలని కోరారు.

ఉరుకుందలో ప్రచారం చేస్తున్న నాగరాజ్ గౌడ్

సంక్షేమంతో పాటు అభివృద్ధి చేశాం : వైసిపి

ప్రజాశక్తి - కోసిగి

వైసిపి ప్రభుత్వంలో సంక్షేమంతో పాటు అభివృద్ధి చేశామని, అభివృద్ధి చేసే వైసిపి ప్రభుత్వాన్ని మరోసారి గెలిపించాలని వైసిపి మండల ఇన్‌ఛార్జీ మురళీమోహన్ రెడ్డి కోరారు. ఆదివారం మండలంలోని అగసనూరు, సాతనూరు గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో, నియోజకవర్గాల్లో చంద్రబాబును నమ్మే పరిస్థితుల్లో లేరని తెలిపారు. బాబు ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి అమలు చేయలేదని, జగన్ చెప్పినట్లు ప్రతి హామీనీ దళారులు లేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాలకే జమ చేశారని చెప్పారు. వాలంటీరు వ్యవస్థ ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత వైసిపి ప్రభుత్వానిదేనని తెలిపారు. వైసిపి కర్నూలు ఎంపీ అభ్యర్థి బివై.రామయ్యకు, ఎమ్మెల్యే అభ్యర్థి బాలనాగిరెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఎంపిపి పెండేకల్లు ఈరన్న, సర్పంచులు వడ్డే ఉల్లిగయ్య, మంగమ్మ, వైసిపి నాయకులు బెట్టన్న గౌడ్, శ్రీనివాసరెడ్డి, మహంతేష్ స్వామి, జగదీష్ స్వామి, గానుగ వీరస్వామి పాల్గొన్నారు.

సూపర్ సిక్స్ పథకాలతో అభివృద్ధి

- టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొజ్జమ్మ

ప్రజాశక్తి- దేవనకొండ

టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు ఎన్నికల మేనిఫెస్టోలో ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలతో పేదలు అభివృద్ధి చెందుతారని నాయకులు తెలిపారు. ఆదివారం టిడిపి అభ్యర్థి వీరభద్ర గౌడ్‌కు మద్దతుగా మండలంలోని కె.వెంకటాపురం, జిల్లేడు బుడకల, కప్పట్రాళ్ల, ఓబులాపురం గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి కప్పట్రాళ్ల బొజ్జమ్మ, మాజీ ఎంపిపి రామచంద్ర నాయుడు, టిడిపి మండల కన్వీనర్ విజయ భాస్కర్ గౌడ్, దేవనకొండ మాజీ సర్పంచి ఉచ్చీరప్ప, కప్పట్రాళ్ల మల్లికార్జున, బడిగింజల రంగన్న మాట్లాడారు. మరోసారి వైసిపి ప్రభుత్వాన్ని గెలిపిస్తే రైతుల పొలాలను కూడా అమ్ముతారని మండిపడ్డారు. టిడిపి, బిజెపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

FORMAT C-1

Declaration about Criminal Cases

(As per the judgment dated 25 th September, 2018 of Hon'ble Supreme Court W.P.(Civil) No.538 of 2011(Public Interest Foundation & Ors Vs. Union of India & Anr)

Name of the address of the Candidate **DESAI GOUSE DESAI** S/o Late KHADER DESAI D, Aged 55 Years, resident of H.No.38-162, Minchin Bazar, Kurnool, Kurnool District, A.P. (Old address) & H.No.38- 2-280, Minchin Bazar, Kurnool, Kurnool District, (Present Address) Pin.518001, Andhra Pradesh.

Name of Political Party : **COMMUNIST PARTY OF INDIA (MARXIST) (CPI (M)**

Name of Election : **LEGISLATIVE ASSEMBLY ANDHRAPRADESH**

Name of constituency : **138-PANYAM ASSEMBLY CONSTITUENCY,**

I **DESAI GOUSE DESAI** (Name of candidate, a candidate for the above Mentioned Election, declare for Public information the following my criminal antecedents): (A) Pending Criminal Cases.

Sl. No.	Name of Court	Case No. and dated	Status of case	Section(s) of Acts Concerned and Brief Description of Offence(s)
1.	Crime No.51/2013 of Kurnool I Town PS, Assistant Senior Civil Judge Court, Adoni, Kurnool Dist.	SC. No. 137/2016 Dt. 25-11-2023	Case on Court Trail	U/Sec.353, 354, 506, 509 r/w 34 IPC Kurnool I Town PS, Allegation me assault to deter duty of public servant, outraging modesty of women, criminal intimidation etc.,
2.	Crime No.172/2019 of Kurnool II Town PS, VI Addl. Dist. Sessions Judge Cum SC ST Court, Kurnool	SC/ST/SC No.163/ 2020	Case on Court Summon	U/Sec.447, 506 r/w 34 IPC & Sec.3(i)(r), 3(1) (s) SC ST (POA) Act Allegation against mecriminal trespass, crl. intimidation, abuse in the name of caste in public etc.,
3.	Crime No.393/2020 of Kurnool II Town PS, Judicial First Class magistrate Cum Prohibition & Excise Court, Kurnool	C.C. No.1576/ 2021 Dt. 27-7-2021	Case on Court summons	U/Sec.341, 188, r/w 34 IPC Allegation against mewrongful restraint, disobedience to public order etc.,
4.	Crime No.414/17 of Kurnool III Town PS, Judicial First Class magistrate Cum Prohibition & Excise Court, Kurnool	CC 238/2018 27-11-2018	Case on Court summons	U/Sec.143, 188, 341, 353, 435 r/w 149 IPC Allegation against me unlawful assembly, disobedience to public order, outrage of modesty of women, mischief by fire etc.,

(B) Details about Cases of convocation for criminal Offences

Sl	Name of Court and Date(s) of Order (s)	Description of Offence(s) and Punishment imposed	Maximum Punishment imposed
1	Nil	Nil	Nil

Sd/- DESAI GOUSE DESAI, MLA Contesting Candidate,
138- PANYAM ASSEMBLY CONSTITUENCY,

Declaration about criminal cases — **Format C-1**

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation &Ors. Vs. Union of India &Anr.)

Name and address of candidate: Brijendra Reddy Gangula
S/o Prabhakar Reddy Gangula
His postal address H. No.7-4-62/1, Balaji Nagar, Allagadda Town and Mandal, Nandyal District, Andhra Pradesh, Pin Code-518543.

Name of political party:
YUVAJANA SRAMIKA RYTHU CONGRESS PARTY
(Independent candidates should write "Independent" here)

Name of Election A.P. Assembly Elections -2024

"Name of Constituency: **134-Allagadda Assembly Constituency.**

I,. Brijendra Reddy Gangula. (name of candidate), a candidate for the Above mentioned election, declare for public information the following details about my criminalantecedents:

(A) Pending criminal cases

SI. NO.	Name of court	Case NO. And date	Status of Case (e)	Section (s) of Acts concerned and brief description offences (s) of
1	JFCM Court Allagadda	FIR No 75/2019 of Allagadda Rural PS	FIR No 76/2019 of Allagadda Rural PS	FIR No 79/2019 of Allagadda Rural PS
2	JFCM Court Allagadda PRC of Special Mobile Court Kurnool	FIR No 75/2019 of Allagadda Rural PS, JFCM Court Allagadda PRC 4/2014 on the file of Special Mobile Court Kurnool.	Crime NO 76/2019 JFCM Court Allagadda	Crime No 79/2019 of Judicial First class magis-trate court, Allagadda
3	JFCM Court Allagadda	Sec 147,148, 84,326, 332, 353, 307,188 R/w 149 IPC	Sec 147, 148, 323, 307 R/w 149 IPC	Sec 147, 148, 323, 307 R/w 149 IPC
	Not applicable	Not applicable	Not applicable	Not applicable
	Not applicable	Not applicable	Not applicable	Not applicable

(B) Details about cases of conviction for criminal offences

SI. NO.	Name of court & date (s) of order (s)	Description of Offence (s) & punishment imposed	Maximum Punishment Imposed
	Not applicable	Not applicable	Not applicable
	Not applicable	Not applicable	Not applicable
	Not applicable	Not applicable	Not applicable

Brijendra Reddy Gangula
Contesting Candidate YSRCP
134-Allagadda Assembly Constituency

Format C-2

Declaration about criminal antecedents of candidates set up by the party

(Asper the judgment dated 25th September, 2018 of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of2011 (Public Interest

Name of Political Party:
YUVAJANA SRAMIKA RYTHU CONGRESS PARTY
* Name of Election: **A.P. Assembly Election-**2024
Name of State/UT: **Andhra Pradesh**

SI. No.	Name of Constituency	Name of candidate	(A) Pending Criminal Cases		(B) Details about cases of conviction for criminal offences		
1	ALLAGADDA	BRIJENDRA REDDY GANGULA	3	NA	Not appli cable	Not appli cable	Not appli cable
	Not appli cable	Not appli cable	Not appli cable				
	Not appli cable	Not appli cable	Not appli cable	Not appli cable	Not appli cable	Not appli cable	Not appli cable
	Not appli cable	Not appli cable	Not appli cable	Not appli cable	Not appli cable	Not appli cable	Not appli cable

Brijendra Reddy Gangula
Contesting Candidate YSRCP
134-Allagadda Assembly Constituency

నందవరం రోడ్డుషోలో బుట్టారేణుక అభివాదం

వైసిపిని గెలిపించండి

- వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక

ప్రజాశక్తి - నందవరం

'మీ కోసం, మీ ఆర్థిక అభివృద్ధి కోసం పని చేస్తున్న జగన్ ప్రభుత్వాన్ని మరోసారి గెలిపించాల'ని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక కోరారు. ఆదివారం నందవరంలో వైసిపి మండల అధ్యక్షులు శివారెడ్డి గౌడ్ ఆధ్వర్యంలో రోడ్డు షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. అవినీతికి తావు లేకుండా ప్రజలకు నేరుగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌కే దక్కుతుందన్నారు. సాధ్యం కాని పథకాలను ప్రకటించకుండా మరోసారి నవరత్నాల పేరుతో రెండింతలు అధికంగా పథకాలు అందిస్తామని తెలిపారు. మొట్టమొదటిసారి బీసీ మహిళ అభ్యర్థిని, మీ ఇంటి ఆడపడుచునైన తనను గెలిపించాలని కోరారు. నాలుగు గ్రామాలకు తాగినీటి సమస్య ఉందని, తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేగా తనకు, ఎంపీగా బివై.రామయ్యకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. వైసిపి సీనియర్ నాయకులు బసిరెడ్డి, శివారెడ్డి గౌడ్, విరుపాక్షి రెడ్డి, పేట శ్రీనివాస్ రెడ్డి, రామకోటిరెడ్డి, రైస్‌మిల్లు గడ్డం నారాయణరెడ్డి, సురేష్ గౌడ్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆలూరు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి విరుపాక్షి

జగన్‌తోనే సంక్షేమాభివృద్ధి

ప్రజాశక్తి - ఆస్పరి: ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని మరోసారి గెలిపించుకుంటేనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమవుతుందని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బి.విరుపాక్షి తెలిపారు. ఆదివారం మండలంలోని డి.కోటకొండ, కైరుప్పల గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా గెలిపించాలని, ఆలూరు ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని కోరారు. తనను గెలిపిస్తే ఆలూరు నియోజకవర్గానికి సాగు, తాగు నీరు అందించి అభివృద్ధి పథంలో నడిపిస్తామని చెప్పారు. గత ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు అందాలంటే జన్మభూమి కమిటీల ద్వారా అందించే వారని గుర్తు చేశారు. ఇప్పుడు అలాంటి పరిస్థితులు లేవని, అర్హత ఉంటే నిరుపేదలకు ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు అందించినట్లు తెలిపారు. ముందుగా నాయకులు బాణసంచా కాల్చి, పూలమాలలతో ఘనంగా సన్మానం చేశారు. జెసిఎస్ జిల్లా కన్వీనర్ సురేందర్ రెడ్డి, జడ్‌పిటిసి దొరబాబు, ఆస్పరి, చిప్పగిరి మండల కన్వీనర్లు పెద్దయ్య, మారయ్య, సొసైటీ ఛైర్మన్ గోవర్ధన్, మండల మాజీ కన్వీనర్ రామాంజనేయులు, కో కన్వీనర్ పురుషోత్తం రెడ్డి, సర్పంచులు తిమ్మక్క, తోయజాక్షప్ప, హరికృష్ణ, నాయకులు దత్తాత్రేయ రెడ్డి, లక్ష్మీనారాయణ, కేశవ రెడ్డి, నరసింహులు, వీరభద్ర, లక్ష్మన్న, వీరేష్, రంగన్న, ప్రకాష్ పాల్గొన్నారు.

ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోండి

ప్రజాశక్తి- వెల్దుర్తి

వెల్దుర్తి మండల కేంద్రంలో ఆదివారం కేంద్ర సాయుధ బలగాలతో కలిసి ఎస్ఐ పి చంద్రశేఖర్ రెడ్డి వారి సిబ్బంది వెల్దుర్తి, రామలకోట, నరసాపురం, సూదేపల్లి గ్రామాలలో కవాతు నిర్వహించారు. ఓటు హక్కును ప్రజలందరూ స్వేచ్ఛగా వినియోగించుకోవాలని గ్రామాలలో ఘర్షణలకు పాల్పడి శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఏవైనా సమస్యలు ఉంటే పోలీసు వారి దృష్టికి తీసుకొని రావాలని అన్నారు

ఇందిరమ్మ రాజ్యం రావాలి

డిసిసి అధ్యక్షుడు కె. బాబురావు- కర్నూలు ఎంపీ , అసెంబ్లీ అభ్యర్థుల విస్తృత ప్రచారం

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

దేశంలో మళ్ళీ ఇందిరమ్మ రాజ్యం రావాలని దేశ ప్రజలు కోరుకుంటున్నారని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కె.బాబురావు అభిప్రాయపడ్డారు. ఆదివారం ఇంటింటికి కాంగ్రెస్ ప్రచారంలో భాగంగా బుధవార పేటలో కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి కె. జిలానిబాషతో కలిసి డిసిసి అధ్యక్షుడు ప్రచారం నిర్వహించారు. కర్నూలు ఎంపి కాంగ్రెస్ అభ్యర్థి పిజి. రాంపుల్లయ్య యాదవ్ , కర్నూల్ అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి షేక్ జిలానిబాషలకు హస్తం గుర్తుకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. బుధవారపేట ఎల్లమ్మ గుడిలో జిలానిబాష ప్రత్యేక పూజలు నిర్వహించారు. కర్నూలు నగరం ధర్మపేట హోరేబు టెంపుల్ చర్చిలో డిసిసి అధ్యక్షుడు బాబురావు , జిలానిబాష ను ఆహ్వానించి ఘనంగా సన్మానించారు. జిలాని బాషను ప్రత్యేక ప్రార్థనలతో ఆశీర్వదించి,

ఘనంగా విజయాన్ని సాధించాలని చర్చిలో పాస్టర్లు ప్రజలు ఆశీర్వదించారు. ఈ జిల్లా కాంగ్రెస్ కోఆర్డినేషన్ కమిటీ చైర్మన్ అనంతరత్నం, కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ ఈ లాజరస్ సిటీ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్‌ఖాజా హుస్సేన్ పాల్గొన్నారు.

వలసదారులను నమ్మి మోసపోవద్దు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ప్రస్తుతం జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో వలసదారులు ఇక్కడి నుండి పోటీ చేస్తున్నారని అలాంటి వారి మాటలు నమ్మి మోసపోవద్దని కర్నూలు పార్లమెంటు , కోడుమూరు అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు రాంపులయ్య యాదవ్, మురళీకృష్ణ పేర్కొన్నారు. ఆదివారం కర్నూలు మండల పరిధిలోని ఎల్‌పేట ప్రాంతంలో కర్నూల్ ఎంపి అభ్యర్థి రాంపుల్లయ్య యాదవ్, కోడుమూరు ఎమ్మెల్యే అభ్యర్థి మురళీకృష్ణ విస్తృతంగా ఇంటింటి ప్రచారం చేపట్టారు. వారు మాట్లాడుతూ రాష్ట్రానికి ద్రోహం చేసిన వైసిపి, టిడిపి , జనసేన పార్టీలను నమ్మి ప్రజలు మోసపోవద్దని అన్నారు. రాష్ట్రంలో ఏదైనా అభివృద్ధి జరగాలంటే అది కాంగ్రెస్ ద్వారానే సాధ్యమవుతుందన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదాతో పాటు విభజన హామీల అమలుకు రాహుల్ గాంధీ కట్టుబడి ఉన్నారని పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో తమను అఖండ మెజార్టీతో గెలిపించి పార్లమెంట్ అసెంబ్లీకి పంపాలని కోరారు.

ఎల్‌పేటలో ప్రచారం చేస్తున్న మురళీకృష్ణ

యువతకు ఉద్యోగావకాశాలు కల్పిస్తాం

కర్నూలు టిడిపి అభ్యర్థి టిజి భరత్

బి. క్యాంపు గ్రౌండ్‌లో వాకర్స్, క్రీడాకారులతో మాట్లాడిన టిజి భరత్

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

కర్నూలుకు పరిశ్రమలు తీసుకొచ్చి యువతకు ఉద్యోగావకాశాలు కల్పిస్తానని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టిజి.భరత్ అన్నారు. నగరంలో స్విమ్మింగ్ పూల్, బి.క్యాంపు గ్రౌండ్‌లో వాకర్స్, క్రీడాకారులను ఆయన కలిసి మాట్లాడారు. ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని టిజి భరత్ కోరారు. 40 ఏళ్లుగా నిస్వార్థంగా కర్నూలు ప్రజలకు సేవ చేస్తున్నట్లు ఆయన గుర్తు చేశారు. కుల,మతాలకు అతీతంగా ప్రజలకు మంచి చేశామన్నారు. క్రీడాకారులకు ఎల్లప్పుడూ అండగా ఉండి ప్రోత్సాహం అందించామన్నారు. అధికారంలో ఉంటే కర్నూలును మరింత అభివృద్ధి చేసేందుకు అవకాశం ఉంటుందని చెప్పారు. పారిశ్రామికవేత్తగా తనకున్న అనుభవంతో తప్పకుండా కంపెనీలు తీసుకొస్తానని పేర్కొన్నారు. ప్రజలు తనకు ఎమ్మెల్యేగా ఒక్క అవకాశం ఇవ్వాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా క్రికెట్, బాస్కెట్ బాల్, వాలీబాల్ ఆడి

బి. క్యాంపు గ్రౌండ్‌లో వాకర్స్, క్రీడాకారులతో ప్రచారం నిర్వహిస్తున్న టిజి భరత్

క్రీడాకారులను ఆయన ఉత్సాహ పరిచారు.

ప్రజల పాలాలను జగన్ లాక్కుంటారు : బిసి జనార్ధన్‌రెడ్డి

ప్రజాశక్తి - బనగానపల్లె

ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌తో ప్రజలు పొలాలను జగన్ రెడ్డి లాక్కుంటారని మాజీ ఎమ్మెల్యే, టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బిసి జనార్దన్ రెడ్డి విమర్శించారు. ఆదివారం బనగానపల్లె మండలం యర్రగుడి, హుస్సేనాపురం, యనకండ్ల ప్రజాగళం కార్యక్రమంలో బిసి పాల్గొన్నారు. ఈనెల 13న జరిగే ఎన్నికల్లో టిడిపి సైకిల్ గుర్తుకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. బిసి జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ హుస్సేనాపురం గ్రామంలో జగన్ రెడ్డి పాదయాత్రలో కరెంటు బిల్లులను పెంచబోమని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత 9 సార్లు పెంచి పేద ప్రజలను మోసం చేశారని విమర్శించారు. సొంత నిధులతో వాటర్ ప్లాంట్ నిర్మిస్తే దానిని కూడా వైసిపి నాయకులు నిరూపయోగంగా చేశారని తెలిపారు. అభివృద్ధి గురించి మాట్లాడే అర్హత వైసిపి నాయకులకు లేదన్నారు. యర్రగుడి గ్రామంలో గెలిచిన తర్వాత వాటర్ ప్లాంటను అందుబాటులోకి తీసుకొస్తానని తెలిపారు. పశువుల హాస్పిటల్, పొలాలకు గ్రావెల్ రోడ్ వేయిస్తామన్నారు. ఎన్నికల ముందు మద్యపాన నిషేధం అని చెప్పి ఎన్నికల అయ్యాక నానిరకం మద్యం అమ్ముతూ ప్రజల ఆరోగ్యాలతో వైసిపి ప్రభుత్వం చెలగాటం ఆడిందన్నారు. కార్యక్రమంలో ఎర్రగుడి సర్పంచి దోనపాటి వరలక్ష్మి, నాయకులు దోనపాటి భాస్కర్ రెడ్డి, హుసేనాపురం జాంగిర్, తెలుగు యువత నంద్యాల జిల్లా అధ్యక్షులు బొబ్బల గోపాల్ రెడ్డి, సాదుల శివ శంకర్ రెడ్డి, బొబ్బల మధన భూపాల్ రెడ్డి, టిడిపి, జనసేన

కోవెలకుంట్ల మండలంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బిసి ఇందిర

సమావేశంలో మాట్లాడుతున్న బిసి,జనార్ధన్‌రెడ్డి

నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

పేదలను వంచించిన వైసిపి ప్రభుత్వం : బిసి ఇందిరా రెడ్డి

వైసిపి ప్రభుత్వం ఒక్క ఛాన్స్ అని అధికారంలోకి వచ్చిన తర్వాత పేద ప్రజలను వంచించిందని మాజీ ఎమ్మెల్యే బిసి జనార్దన్ రెడ్డి సతీమణి బిసి ఇందిరా రెడ్డి విమర్శించారు. ఆదివారం కోవెలకుంట్ల మండలం అమడాల, చౌదరిదిన్నె గ్రామాలలో ప్రజాగళం కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి బిసి జనార్దన్ రెడ్డి సైకిల్ గుర్తుకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. టిడిపి కోవెలకుంట్ల మండల అధ్యక్షులు అమడాల మద్దిలేటి, టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అవుకు : రాష్ట్రంలో వైసిపి అరాచక పాలన సాగుతోందని, ప్రజలు చాలా అవస్థలు పడుతున్నారని టిడిపి బనగానపల్లె ఎమ్మెల్యే అభ్యర్థి బిసి జనార్దన్ రెడ్డి కుమార్తె మనోరమారెడ్డి, కోడలు క్షీరా రెడ్డిలు పేర్కొన్నారు. అవుకు మండలంలోని కునుకుంట్ల, మన్నేనాయక్‌తండా, ఇస్రానాయక్ తండా, మర్రికుంట తండా గ్రామాల్లో బిసి జనార్దన్ రెడ్డి గెలుపు కోసం మనోరమారెడ్డి, క్షీరారెడ్డి, బాల తిమ్మారెడ్డి కుమార్తె బిసి మాధవి, టిడిపి నాయకులు గూడాల సోదరులు మురళీధర్ రెడ్డి, ప్రతాప్ రెడ్డిలు ఎన్నికల ప్రచారం నిర్వహించారు.